TELANGANA SHASANA SABHA TELTEL/2016/68867

# తెలంగాణ శాసనసభ

తెలుగు దినపత్రిక

ఎడిటర్ పి. రాజేష్

Published from Hyderabad, Rangareddy, Nalgonda, Mahabubnagar, Khammam | సంపుటి : 2 | సంచిక : 84 | పేజీలు : 8 | శుక్రవారం 23 ఆగస్టు 2024 | వెల : 4/-

రిపోర్టర్లు కావలెను...

తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ శాసనసభ తెలుగు దినపత్రికకు రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తిగల, అనుభవం కలిగిన అభ్యర్థులు కావలెను..

తెలంగాణ శాసనసభ తెలుగు దినపత్రిక నెట్వర్క్ ఇంచార్జ్

పి.వెంకటేష్

9949360937,9100900931

# 'ఈ ఆఫీస్' ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ శశాంక, అదనపు కలెక్టర్ ప్రతిమసింగ్.

**రంగారెడ్డి జిల్ల కలెక్టరేట్, ఆగస్టు 22 శాసనసభ న్యూస్ ప్రతినిధి:** గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో 'ఈ-ఆఫీస్' ను కలెక్టర్ శశాంక, అదనపు కలెక్టర్ ప్రతీమా సింగ్ లతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ 'ఈ-ఆఫీస్' లాంచింగ్ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టరేట్ కార్యాలయంలో ఇక కాగితాలు, ఫైళ్ళు ఉండవని, అంతా ఎలక్ట్రానిక్‌మయమే. కార్యకలాలపాలను ప్రస్తుతం మొదటి విడతగా వ్యవసాయ శాఖ, ముఖ్య ప్రణాళిక శాఖ, కార్యాలయం, పంచాయతీ రాజ్ శాఖ, మైనారిటీల సంక్షేమ శాఖ, ఎంపి యు డి, ఎం ఈ పిఎంఏ మహిళా శిశు వికలాంగులు మరియు సీనియర్ సిటిజన్ శాఖ, ఎస్ సి అభివృద్ధి, డిఆర్డిఏ శాఖలతో ప్రారంభించడం సంతోషమని తెలిపారు. ఇప్పటి నుండి 8 డిపార్టుమెంట్లల్లో ప్రతి ఫైల్ ను 'ఆన్‌లైన్'లోనే పంపాలన్నారు. ఇంకా మిగిలిన జిల్లా అధికారులు కూడా వచ్చే మూడు నెలల్లోగా ఈ-ఆఫీస్‌ను అమలు చేయాలన్నారు. కలెక్టరేట్ కార్యాలయంలో ప్రతి డిపార్ట్ మెంట్ ఈ మూడు నెలల కాల వ్యవధిలో ఈ-ఆఫీస్ అమలుకు చర్యలు తీసుకోవాలని డిఐఓ, ఎన్ఐసి అధికారులను ఆదేశించారు. అంతే కాకుండా వారికి అవసరమైన అన్ని రకాల టెక్నికల్ గా సహాయం అందించడానికి చొరవ తీసుకోవాలని తెలాపారు. ఈ క్రమంలో ఇప్పటికే జిల్లా లోని అన్ని విభాగాలలో అధికారులకు, టెక్నికల్ అసిస్టెంట్‌ల్ లతో ఆన్‌లైన్‌లో ఫైళ్ల నిర్వహణకు సంబంధించిన శిక్షణ కూడా ఇవ్వడం జరిగిందన్నారు. కావున ఇప్పటి నుండి ఈ- ఆఫీస్ పని విధానంలో కాగితంతో పని ఉండదన్నారు. ఉద్యోగులు, అధికారులు తమ మధ్య ఫైళ్ల బదలాయింపు కోసమో లేక చర్చించడం కోసం ప్రత్యేకంగా భేటీ కావాల్సిన అవసరముండదని, కంప్యూటర్ స్క్రీన్‌పై ఫైల్ చూసుకొంటూ సంబంధిత ఫైల్ల గూర్చి ఫోన్‌లో చర్చించుకోని ఫైల్ మూవింగ్ మాత్రమే ఉంటుందని అన్నారు.

**ప్రతీ ఉద్యోగికి ప్రత్యేక ఐడీ, పాస్‌వర్డ్ లను కేటాయింపు.:**

అవి సదరు ఉద్యోగి, అధికారి మాస్టర్ డాటాకు లింక్ అయి ఉంటాయని తెలిపారు. దీంతో ఎక్కడా ఆ ఫైల్‌ను దారి తప్పించడానికి ఎవ్వరికీ అవకాశముండదని అన్నారు. అలాగే సదరు ఉద్యోగికి నెట్ కనెక్షన్ ఉంటే చాలు... ఇంటి నుంచైనా పని చేయవచ్చని తెలిపారు. అత్యవసర సమయంలో అందుబాటులో లేనప్పుడు ఇంటి వద్ద నుంచి పని చేసేందుకు ఈ-ఆఫీస్ విధానం ఉపయోగంగా ఉంటుందని తెలిపారు.

**ఫైళ్లను ఎక్కడి నుంచైనా తనిఖీ చేయవచ్చు...**

ఆన్‌లైన్ విధానంలో ఫైళ్ల స్థితిగతులను పై అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకునే వీలుంటుందని, అధికారులు... తమ మొబైల్ ఫోన్‌లోనే ఫైల్‌ను ట్రాక్ చేయవచ్చని, ఎక్కడైనా ఫైల్ ఆలస్యమైతే అందుకుగల కారణాలపై ఉన్నతాధికారులకు వివరణ ఇవ్వాల్సి ఉంటుందని అన్నారు. ఈ విధానంలో ఫైల్ వేగంగా కదులుతుందన్నారు. అత్యవసరమనుకున్న ఫైల్‌ను అసిస్టెంట్ సెక్షన్ అధికారి నుంచి కలెక్టర్ వరకు అరగంటలో పంపవచ్చన్నారు. అంతే కాకుండా అంతే వేగంగా ఫైళ్లను క్లియర్ చేసే అవకాశం 'ఈ-ఆఫీస్' విధానంలో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ ఓ సంగీత,



ఏఓ సునీల్, సిపిఓ సౌమ్య, సాంఘీక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రామారావు, మైనార్టీ శాఖ నవీన్ కుమార్ రెడ్డి, డీసీసీఓ ధాత్రి దేవి, ఈడిఎమ్ నాగభూషణం సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అదానీ స్కామ్‌పై విచారణ చేయండి

- అదానీ స్కాం గురించి విచారణ జరపాలని అధికారులకు వినతి
- 'అదానీ కుంభకోణంపై చట్ట సభల్లో సమాధానం ఇవ్వకుండా ప్రధాని మోదీ పారిపోయారు
- 16 మంది ప్రధానమంత్రులు చేసిన అప్పు కంటే మోదీ రెండింతలు అప్పులు చేశారు.
- బ్యాంకుల జాతీయకరణతో పేదలకు అందుబాటులోకి వచ్చాయి
- సాహసోపేత నిర్ణయంతో పేదలకు భూములు పంచిన ఘనత ఇందిరమ్మకు దక్కుతుంది



**హైదరాబాద్**

అదానీ కుంభకోణంపై విచారణ జరపాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోంది. స్కామ్‌లో నిజనిజాలు వెలుగులోకి తీసుకొని రావాలని కోరింది. హైదరాబాద్‌లో గల ఈడీ కార్యాలయానికి సీఎం రేవంత్ రెడ్డి వచ్చారు. అదానీ స్కాం గురించి విచారణ జరపాలని అధికారులకు వినతి పత్రం అందజేశారు. సీఎం రేవంత్ రెడ్డితో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఏఐసీసీ ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ, సల్మాన్ ఖుర్షీద్, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తదితరులు ఉన్నారు. 'అదానీ కుంభకోణంపై చట్ట సభల్లో సమాధానం ఇవ్వకుండా ప్రధాని మోదీ పారిపోయారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి 2014 వరకు చేసిన అప్పు రూ.55 వేల కోట్లు. గత పదకొండేళ్లలో ప్రధాని మోదీ చేసిన అప్పు లక్షా 15 వేల కోట్లు. 16 మంది ప్రధానమంత్రులు చేసిన అప్పు కంటే మోదీ రెండింతలు అప్పులు చేశారు. దేశంలో సాగునీటి ప్రాజెక్టులు తీసుకొచ్చిన ఘనత జవహర్ లాల్ నెహ్రూకు దక్కుతుంది. బ్యాంకుల జాతీయకరణతో పేదలకు - మిగతా3లో



## మోదీ విశ్వాసాన్ని కాంగ్రెస్ కార్యకర్తలు వమ్ము చేశారు

- లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ
- కాంగ్రెస్, ఆరెస్సెస్ మధ్య సైద్ధాంతిక పోరాటం సాగుతున్నది
- కాంగ్రెస్ కార్యకర్తలు ప్రధాని మోదీకి మానసికంగా ఎంత టెన్షన్ ఇచ్చారంటే ఆయన సైకాలజీ పతనమైంది

# సీఎం రేవంత్ రెడ్డితో ఇక్రిశాట్ డైరెక్టర్ జనరల్ భేటీ

వ్యవసాయ రంగం అభివృద్ధికి ఉపయోగపడేలా పరిశోధనలు ఉండాలని

సాధ్యమైనంత త్వరలో ఇక్రిశాట్‌ను సందర్శిస్తా



**హైదరాబాద్**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఇక్రిశాట్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ జాక్వెలిన్ హ్యూ గురువారం సచివాలయంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వివిధ రకాల పంటలకు సంబంధించి అధిక దిగుబడిని అందించే కొత్త వంగడాలపై పరిశోధనలు చేపట్టాలని ఈ సందర్భంగా డీజీ డాక్టర్ జాక్వెలిన్ హ్యూకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ రంగం అభివృద్ధికి ఉపయోగపడేలా పరిశోధనలు ఉండాలని సీఎం రేవంత్ ఆకాంక్షించారు. ఇక్రిశాట్‌ను ఓ సారి సందర్శించాలంటూ జాక్వెలిన్ చేసిన విజ్ఞప్తిపై సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. సాధ్యమైనంత త్వరలో ఇక్రిశాట్‌ను సందర్శిస్తానని డీజీ డాక్టర్ జాక్వెలిన్‌కు సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.



## ప్రజాపాలనలో ప్రశ్నించడమే పాపమా..

- కాంగ్రెస్ సర్కార్‌పై కేటీఆర్ మండిపాటు
- మీ ఆరు గ్యారంటీలు 420 హామీల గురించి అడిగితే ఏమైపోతారో
- ఇందిరమ్మ రాజ్యమంటే ఆనాటి ఎమర్జెన్సీని అప్రకటితంగా అమలు చేయటమేనా
- ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు ప్రజలు నిన్ను వదలరు

# దేశ సంపద దోపిడీకి గురికావద్దు

- ప్రధాని మోడీపై టీ.మంత్రుల ఆగ్రహం
- ప్రధాని మోడీ నల్లధనం తెస్తానని..

  పేదల ఖాతాలో పదిహేను లక్షలు వేస్తానని 15 పైసలు కూడా వేయలేదు
- అదానీని మాత్రం ప్రపంచంలోనే ధనవంతులు జాబితాలో మోడీ చేర్చారు.
- మోడీ ప్రభుత్వం దొంగ చాటున అదానీ గ్రూపును కాపాడుతుందన్నారు.
- ఈడీ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం..
- పాల్గొన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**హైదరాబాద్**

నగరంలోని ఈడీ ఆఫీసు వద్ద కాంగ్రెస్ ధర్నా కొనసాగుతోంది. ఈ కార్యక్రమానికి సీడబ్ల్యూసీ మెంబర్ సల్మాన్ కుర్షిద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ... ప్రధాని మోడీ నల్లధనం తెస్తానని.. పేదల ఖాతాలో పదిహేను లక్షలు వేస్తానని 15 పైసలు కూడా వేయలేదని విమర్శించారు. అదానీని మాత్రం ప్రపంచంలోనే ధనవంతులు జాబితాలో మోడీ చేర్చారన్నారు. రాహుల్ గాంధీ ప్రధాని కావడమే లక్ష్యంగా పనిచేద్దాం లేదంటే మోడీ ఈ దేశాన్ని నలుగురి చేతిలో పెట్టి నాశనం చేస్తారంటూ వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్, బీజేపీ ఒకటయ్యాయని.. - మిగతా3లో

# బెంగాల్ ప్రభుత్వంపై సుప్రీం ఆగ్రహం

కోల్‌కతాలో ఆర్ జీ కర్ వైద్య కళాశాల, ఆస్పత్రిలో జూనియర్ డాక్టర్ అభ్యయ హత్యాచారం కేసులో సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు చేసింది. ఈ కేసును నీరుగార్చేందుకు ప్రయత్నించారంటూ కోల్‌కతా ప్రభుత్వంపై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. విచారణ విషయంలో నిబంధనలు పాటించలేదని, ఘటనను కప్పిపుచ్చే ప్రయత్నం చేశారంటూ కోర్టు అభిప్రాయపడింది. ఓ విధంగా సుప్రీంకోర్టు పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాన్ని తీవ్రంగా మందలించింది. 30 ఏళ్లలో ఇలాంటి కేసు చూడలేదని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పార్థివాలా పేర్కొన్నారు. కేసు డైరీ హార్డ్ కాపీ సమర్పించాలని కోల్‌కతా పోలీసులను సుప్రీంకోర్టు కోరింది. ఘటన జరిగిన చాలాసేపు తర్వాత కేసు నంబరు నమోదు చేసినట్లు తెలుస్తోందని కోర్టు పేర్కొంది. ఈ కేసులో కోల్‌కతా పోలీసులు పనిచేసిన తీరు సరికాదని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ పేర్కొన్నారు. ఈ కేసులో పోలీసులు చట్ట ప్రకారం వ్యవహరించలేదన్నారు. వారి చర్యలు అనుమానాస్పదంగా ఉన్నాయన్నారు. ఈ కేసు చాలా షాకింగ్‌గా ఉందన్న న్యాయస్థానం సీబీఐ, కోల్‌కతా పోలీసుల నివేదికల మధ్య ఎందుకు వ్యత్యాసం ఉందని ప్రశ్నించింది.

విచారణ సందర్భంగా..

ఆర్ జీ కర్ వైద్యకళాశాల, ఆస్పత్రిలోని జూనియర్ డాక్టర్ అభయ కేసు విచారణకు సంబంధించి సీబీఐ తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా తన వాదనలు వినిపించారు. ఉదయం ఘటన జరిగితే రాత్రి 11.30 గంటల తర్వాత ఎఫ్ఐఆర్ నమోదైందని, ఆసుపత్రి వైద్యుల నివేదిక ఆధారంగా ఎఫ్ఐఆర్ నమోదుకాలేదని, బాధితురాలి తండ్రి అభ్యర్థన మేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేశారని సొలిసిటర్ జనరల్ కోర్టుకు తెలిపారు. సొలిసిటర్ జనరల్ వాదనల తర్వాత అసహజ మరణంగా మొదట కేసు నమోదు చేశారని. తర్వాత కేసు నంబరు నమోదు చేసినట్లు తెలుస్తోందని కోర్టు పేర్కొంది. ఈ కేసులో ఏఎస్పీ తీరు చాలా అనుమానాస్పదంగా ఉందని సుప్రీంకోర్టు పేర్కొంది. శవ



పంచనామా ఎప్పుడు చేశారని సుప్రీంకోర్టు ప్రశ్నించగా.. సాయంత్రం 4.20 గంటల తర్వాత జరిగిందని కోల్‌కతా పోలీసుల తరుపున వాదిస్తున్న కపిల్ సిబల్ తెలిపారు. ఈ కేసులో కోల్‌కతా పోలీసులు పనిచేసిన తీరు సరికాదని ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. పోలీసులు చట్ట ప్రకారం వ్యవహరించలేదన్నారు. పోలీసుల చర్యలు ఎన్నో అనుమానాలకు తావిస్తున్నాయని తెలిపారు.

సీబీఐ, పోలీసుల నివేదికకు వ్యత్యాసం..

సీబీఐ సమర్పించిన నివేదిక, కోల్‌కతా పోలీసుల నివేదికకు ఎందుకు తేడా ఉందని సీబీఐను జస్టిస్ పార్ధీవాలా ప్రశ్నించారు. హత్యకు ముందు అభయను వేధించారని, కేసును కప్పిపుచ్చే ప్రయత్నం చేశారని సీబీఐ తరుపున సొలిసిటర్ జనరల్ తెలిపారు. అంత్యక్రియల అనంతరం ఎఫ్ఐఆర్ నమోదు చేశారన్నారు. ఈ విషయంలో ఆసుపత్రి పాలకవర్గం ఉదాసీనంగా వ్యవహరించిందన్నారు. నేరం జరిగిన ప్రదేశాన్ని భద్రపర్చలేదని, ఈ ఘటనపై కుటుంబసభ్యులకు ఆలస్యంగా సమాచారం అందిందన్నారు. ఇది ఆత్మహత్య కాదు.. హత్య అని కుటుంబసభ్యులు చెప్పినా పట్టించుకోలేదన్నారు. ఈ క్రమంలో ధర్మాసనం జోక్యం చేసుకుని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాన్ని మందలించింది. సంఘటన స్థలాన్ని ఎందుకు భద్రపరచలేదని ప్రశ్నించారు. ఎఫ్ఐఆర్ నమోదు ఎందుకు ఆలస్యం అయిందని, దర్యాప్తు నిబంధనలను ఎందుకు విస్మరించారని సుప్రీంకోర్టు ప్రశ్నించింది.

**వైద్యుల భద్రతపై సుప్రీం కీలక ఆదేశాలు..**

కోల్‌కతాలోని ఆర్ జీ కర్ వైద్య కళాశాల, ఆసుపత్రిలోని జూనియర్ డాక్టర్ అభయ హత్యాచారం ఘటనపై సుప్రీంకోర్టులో విచారణ ముగిసింది. తదుపరి విచారణను న్యాయస్థానం సెప్టెంబర్5వ తేదీకి వాయిదా వేసింది. ఈకేసు విచారణ సందర్భంగా వైద్యుల భద్రతపై భారత అత్యున్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. ప్రయివేట్ ఆసుపత్రులు సొంతంగా రక్షణ చర్యలు చేపట్టాలని పేర్కొంది. ప్రయివేట్ ఆసుపత్రుల్లో పనిచేసే వైద్యుల భద్రతను ఆసుపత్రుల యాజామాన్యాలు తీసుకోవాలని స్పష్టం చేసింది. మరోవైపు వైద్యుల భద్రతపై కేంద్రప్రభుత్వం ఓ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని సూచించింది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో భద్రతపై ఓ మెకానిజాన్ని ఏర్పాటుచేయాలని ఆదేశించింది. వైద్యులకు తగిన భద్రత కల్పించాల్సిన అవసరాన్ని గుర్తుచేస్తూ.. ప్రభుత్వ ఆసుపత్రుల భద్రతపై తగిన చర్యలు చేపట్టాలని కేంద్రప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈకేసు తుది విచారణ సెప్టెంబర్5న జరగనుంది.

భద్రతపై వైద్యుల ఆందోళన

కోల్‌కతాలో అభయ ఘటన తర్వాత దేశ వ్యాస్తంగా వైద్యులు ఆందోళన బాట పట్టారు. తమ ప్రాణాలకు భద్రత లేకుండా పోయిందని నిరసనలు తెలిపారు. మరోవైపు అభయ ఘటన తర్వాత ఆర్ జీ కర్ ఆసుపత్రిపై వేలమంది దాడికి పాల్పడి విధ్వంసం సృష్టించారు. ఈ నేపథ్యంలో దేశ వ్యాప్తంగా వైద్యులు ఉద్యమించారు. ఈకేసును సుప్రీంకోర్టు విచారణకు స్వీకరించింది. అదే సమయంలో వైద్యుల భద్రతపైనా తాము ఆలోచన చేస్తామని చెప్పింది. వైద్యుల భద్రత విషయంలో తీసుకోవల్సిన చర్యలపై ఒక ప్రత్యేక టాస్క్‌ఫోర్సును ఏర్పాటుచేసి దానిలో దేశంలోని ప్రముఖ వైద్య నిపుణులను భాగస్వామ్యులను చేసిన విషయం తెలిసిందే.

## రాహుల్ గాంధీ నైరాశ్యంలో కూరుకుపోయారు




లోక్‌సభలో విపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీపై కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ గురువారం విమర్శలతో విరుచుకు పడ్డారు. జమ్ము కశ్మీర్ ప్రజలను రాహుల్ రెచ్చగొడుతున్నారని, కాంగ్రెస్ ఆర్టికల్ 370ని పునరుద్ధరిస్తుందని ఆయన చెబుతున్నారని కానీ దేశం దీన్ని అంగీకరించదని అన్నారు. నిరాశలో కూరుకుపోయిన రాహుల్ గాంధీ నైతిక స్థైర్యం కోల్పోయారని అన్నారు. రాహుల్ తన కులం, మతం గురించి చెప్పలేరని, కానీ రాజకీయ భాషలో ఓబీసీల గురించి మాట్లాడుతుంటారని ఎద్దేవా చేశారు. కాగా, నియంతృత్వ పోకడలతో చెలరేగే ప్రధాని నరేంద్ర మోదీ విశ్వాసాన్ని కాంగ్రెస్ వమ్ము చేసిందని లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. జమ్ములో గురువారం జరిగిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ ప్రధాని మోదీ లక్ష్యంగా విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్, ఆరెస్సెస్ మధ్య సైద్ధాంతిక పోరాటం సాగుతున్నదని, మీరు మా పక్షాన నిలిచారని కాంగ్రెస్ కార్యకర్తలను ఉద్దేశించి రాహుల్ అన్నారు. తాను పార్లమెంట్‌లో కూర్చుండగా మోదీని చూశానని, మీరు ఆయన విశ్వాసాన్ని మటుమాయం చేశారని తాను చెప్పగలనని స్పష్టం చేశారు. కాంగ్రెస్ కార్యకర్తలు ప్రధాని మోదీకి మానసికంగా ఎంత టెన్షన్ ఇచ్చారంటే ఆయన సైకాలజీ పతనమైందని వ్యాఖ్యానించారు. జమ్ము కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని ఈ సందర్భంగా రాహుల్ గాంధీ కార్యకర్తలను కోరారు.

## మోదీ విశ్వాసాన్ని కాంగ్రెస్ కార్యకర్తలు వమ్ము చేశారు



నియంతృత్వ పోకడలతో చెలరేగే ప్రధాని నరేంద్ర మోదీ విశ్వాసాన్ని కాంగ్రెస్ వమ్ము చేసిందని లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. జమ్ములో గురువారం జరిగిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ ప్రధాని మోదీ లక్ష్యంగా విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్, ఆరెస్సెస్ మధ్య సైద్ధాంతిక పోరాటం సాగుతున్నదని, మీరు మా పక్షాన నిలిచారని కాంగ్రెస్ కార్యకర్తలను ఉద్దేశించి రాహుల్ అన్నారు. తాను పార్లమెంట్‌లో కూర్చుండగా మోదీని చూశానని, మీరు ఆయన విశ్వాసాన్ని మటుమాయం చేశారని తాను చెప్పగలనని స్పష్టం చేశారు. కాంగ్రెస్ కార్యకర్తలు ప్రధాని మోదీకి మానసికంగా ఎంత టెన్షన్ ఇచ్చారంటే ఆయన సైకాలజీ పతనమైందని వ్యాఖ్యానించారు. జమ్ము కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని ఈ సందర్భంగా రాహుల్ గాంధీ కార్యకర్తలను కోరారు.

కాగా, జమ్ము కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధిస్తామని ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే విశ్వాసం వ్యక్తం చేశారు. ఖర్గే అంతకుముందు శ్రీనగర్‌లో కాంగ్రెస్ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ జమ్ము కశ్మీర్‌లో మనం విజయం సాధిస్తే దేశమంతా మన నియంత్రణలోకి వస్తుందని అన్నారు. జమ్ము కశ్మీర్‌తో రాహుల్ గాంధీ అనుబంధం రక్తసంబంధమని ఖర్గే చెప్పుకొచ్చారు.

## తమిళగ వెట్రి కళగం పార్టీ ప్రారంభం



**చెన్నై :** రాజకీయాల్లోకి మరో హీరో ఎంట్రీ ఇచ్చారు. తమిళ సినీ పరిశ్రమలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న హీరో విజయ్ రాజకీయ పార్టీని ప్రారంభించారు. 'తమిళగ వెట్రి కళగం ' పేరుతో ఈ ఏడాది ఆయన కొత్త పార్టీని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. అయితే తాజాగా పార్టీకి సంబంధించిన జెండాను, పార్టీ అజెండాను ఆవిష్కరించారు.గురువారం చెన్నైలోని పార్టీ కార్యాలయంలో విజయ్ పార్టీ జెండాను ఎగురవేశారు. ఎరుపు, పసుపు రంగులతో కూడిన ఈ జెండాలో రెండు ఏనుగులు, మధ్యలో వాగై పుష్పం ఉంది. వాగై అంటే మన దగ్గర రోడ్ల పక్కన నాటే దిరిసెన చెట్టు. తమిళంలో వాగై అంటే విజయానికి చిహ్నంగా భావిస్తారు. పార్వతీ దేవి మహిషాసురడిని సంహరించే ముందు ఈ వాగై చెట్టు కింద శివుడి కోసంతప్పు చేశారని తమిళ పురాణాలు చెప్తాయి. వేదికపై ముందు పార్టీ జెండా విడుదల చేసిన విజయ్, ఆ తర్వాత పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక 40 అడుగుల స్తంభంపైన పార్టీ జెండా ఎగరవేశారు.అనంతరం విజయ్ పార్టీ గీతాన్ని కూడా విజయ్ చేశారు. పార్టీకి సంబంధించిన ఈ కీలక కార్యక్రమంలో విజయ్ తల్లిదండ్రులు కూడా పాల్గొన్నారు. వివేక్ రాసిన ఈ పాటకు సంగీతాన్ని తమన్ అందించారు. ఈ కార్యక్రమానికి అభిమానులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. జెండా ఆవిష్కరణ అనంతరం విజయ్ పార్టీ కార్యకర్తలతో కలిసి.. ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా విజయ్.. 'దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి ప్రాణత్యాగం చేసిన యోధులను, తమిళ నేల నుంచి వెళ్లి మన హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసిన అసంఖ్యాక సైనికులను ఎప్పటికీ గుర్తుంచుకుంటాం. కులం, మతం, లింగం, ప్రాంతం పేరుతో జరుగుతున్న వివక్షకు మేం తొలగిస్తాం. ప్రజల్లో అవగాహన కల్పించి అందరికీ సమానహక్కులు, అవకాశాల కోసం కృషి చేస్తాం. సమానత్వం అనే సూత్రాన్ని బలంగా సమర్థిస్తాం' అని తన పార్టీ అంజెండాను ప్రకటించారువచ్చే ఏడాది తమిళ నాడులో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. ఈ ఎన్నికలే లక్ష్యంగా విజయ్ పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు స్పష్టమవుతోంది. లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయని విజయ్.. తన మద్ధతును ఏ పార్టీకి కూడా అందించలేదు. 2026లో జరిగే రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో బరిలోకి దిగుతామని ఆ సమయంలోనే స్పష్టం చేశారు. అందుకు అనుగుణంగా తాజాగా పార్టీ జెండాను ఆవిష్కరించారు.

## మహిళలపై లైంగిక దాడుల నియంత్రణకు కఠిన చట్టం : ప్రధాని మోదీకి దీదీ లేఖ



దేశవ్యాప్తంగా మహిళలు, బాలికలు, చిన్నారులపై లైంగిక దాడులు ఆందోళన రేకెత్తిస్తున్నాయని, వీటి నియంత్రణకు కఠిన చట్టాన్ని తీసుకురావాలని కోరుతూ పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాశారు. కోల్‌కతాలో వైద్యురాలిపై హత్యాచార ఘటన కలకలం రేపిన క్రమంలో ప్రధాని మోదీకి దీదీ లేఖ రాయడం ప్రాధాన్యత సంతరించుకుంది. దేశవ్యాప్తంగా రోజూ దాదాపు 90 లైంగిక దాడుల కేసులు నమోదవడం భయోత్పాతం కలిగిస్తోందని ప్రధానికి రాసిన లేఖలో మమతా బెనర్జీ ఆవేదన వ్యక్తం చేశారని పశ్చిమ బెంగాల్ సీఎం ముఖ్య సలహాదారు అలపన్ బందోపాధ్యాయ్ గురువారం వెల్లడించారు. దేశవ్యాప్తంగా మహిళలపై పెరుగుతున్న అరాచకాలు సమాజంలో విశ్వాసాన్ని, మనస్సాక్షిని ప్రభావితం చేస్తున్నాయని ఈ లేఖలో ఆమె పేర్కొన్నారు. మహిళలు భద్రతతో విశ్వాసంతో జీవించేలా చూసేందుకు ఈ అరాచకాలకు చరమగీతం పాడేందుకు పూనుకోవడం మన కర్తవ్యమని దీదీ లేఖలో ప్రస్తావించారు. అత్యంత హేయమైన ఈ తరహా నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకునేలా కేంద్ర చట్టాన్ని తీసుకురావాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. సత్వర న్యాయం జరిగేలా తక్షణమే ఈ కేసులను త్వరితగతిన విచారణ చేపట్టేందుకు ఫాస్ట్‌ట్రాక్ ప్రత్యేక న్యాయస్ధానాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఇలాంటి కేసుల్లో 15 రోజుల్లోనే విచారణ ముగిసేలా చూడాలని ఆమె ప్రధానికి రాసిన లేఖలో అభ్యర్ధించారు.

## శరద్ పవార్‌కు.. జెడ్ ప్లస్ సెక్యూరిటీ

**ముంబై:** మహారాష్ట్రకు చెందిన నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ ఎస్పీ) అధినేత శరద్ పవార్‌కు ఽంద్ర ప్రభుత్వం అత్యున్నత భద్రత కల్పించింది. మాజీ కేంద్ర మంత్రి, మాజీ సీఎం అయిన 83 ఏళ్ల వయస్సున్న ఆయనకు జెడ్ ప్లస్ సెక్యూరిటీ కల్పించాలని ఆదేశించింది. పలువురు వీఐపీల భద్రతను కేంద్ర భద్రతా సంస్థలు బుధవారం సమీక్షించాయి. ఈ నేపథ్యంలో శరద్ పవార్ భద్రతను జెడ్ ప్లస్‌కు పొడిగించాలని సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్పీఎఫ్)ను కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ ఆదేశించింది. 55 మంది సాయుధ సీఆర్పీఎఫ్ సిబ్బందిని ఆయన భద్రతకు కేటాయించాలని పేర్కొంది. సీఆర్‌పీఎఫ్ వీఐపీ సెక్యూరిటీ వింగ్ ద్వారా ఈ మేరకు రక్షణ కల్పించాలని కేంద్ర హెూంశాఖ బుధవారం సిఫార్సు చేసినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి.

## బస్సును ఢీకొట్టిన ట్యాంకర్.. ఐదుగురు మృతి, మరో 20 మందికి గాయాలు



ఆయిల్ ట్యాంకర్ ఓ వాహనాన్ని ఓవర్‌టేక్ చేసేందుకు ప్రయత్నిస్తూ ఎదురుగా వస్తున్న ప్రయాణికుల బస్సును ఢీకొట్టింది దీంతో రెండు వాహనాలు రోడ్డు పక్కనే ఉన్న టీ స్టాల్‌పై నుంచి దూసుకెళ్లాయి. ఈ ప్రమాదంలో డ్రైవర్‌తో సహా ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందారు. మరోవైపు 20 మందికి పైగా ప్రయాణికులు గాయపడ్డారు. ఈ విషాధ ఘటన ఒడిశా లోని గంజాం జిల్లాలో జరిగింది. ప్రమాద ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకున్నారు. గాయప డిన వారందరినీ అంబులెన్స్‌లో బెర్హంపూర్ మెడికల్ కాలేజీ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిలో చాలా మంది ప్రయాణికుల పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.

**ప్రమాదం ఎలా జరిగింది?**

సమాచారం ప్రకారం ఈ ప్రమాదం గజం జిల్లా హింజిలి పోలీస్ స్టేషన్ పరిధిలోని సంబర్‌జోల్ కంజూరు చౌక్‌లో జరిగింది. ఆయిల్ ట్యాంకర్ ట్రక్కును ఓవర్‌టేక్ చేస్తున్న క్రమంలో చోటుచేసుకుంది. ఆ క్రమంలోనే ట్యాంకర్ ఎదురుగా వస్తున్న ప్యాసింజర్ బస్సును వేగంగా వెళ్లి ఢీకొట్టింది. దీంతో బస్సు ముందు భాగం దాదాపు పూర్తిగా ఛిద్రమైపోయింది. వేగంగా ఢీకొనడంతో రెండు వాహనాలు కూడా రోడ్డు పక్కనే ఉన్న టీ స్టాల్ పరిధిలో ఎగిరి పడ్డాయి. దీంతో టీ దుకాణం వద్ద కూర్చున్న ముగ్గురు వ్యక్తులు, బస్సు డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందారు.

**మద్యం మత్తులో..**

అందిన సమాచారం ప్రకారం భవానీపట్నానికి చెందిన ఖంబేశ్వరి అనే ప్యాసింజర్ బస్సు 40 మందికి పైగా ప్రయాణికులతో బెర్హంపూర్ వైపు వెళ్తోంది. ఆ క్రమంలోనే బెర్హంపూర్ నుంచి అసికా వైపు వెళ్తున్న ఆయిల్ ట్యాంకర్ ఓవర్ టెక్ చేస్తున్న క్రమంలో ఢీకొట్టింది. క్షతగాత్రులకు బెర్హంపూర్ మెడికల్ కాలేజీ ఆస్పత్రిలో చికిత్స కొనసాగుతోంది. అయితే చాలా మంది ప్రమాదం నుంచి బయటపడగా, మరికొందరి పరిస్థితి మాత్రం విషమంగా ఉంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అయితే ట్యాంకర్ డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నాడా లేదా సాధారణంగా డ్రైవింగ్ చేశాడా అనేది తెలియాల్సి ఉంది. మరోవైపు బస్సు డ్రైవర్ స్పాట్‌లోనే మరణించారు.

## సుప్రీంకోర్టు విజ్ఞప్తితో.. 11 రోజుల సమ్మెను విరమించిన ఎయిమ్స్ వైద్యులు



న్యూఢిల్లీ: సుప్రీంకోర్టు విజ్ఞప్తితో 11 రోజుల సమ్మెను ఎయిమ్స్ వైద్యులు విరమించారు. దేశ ప్రయోజనాల దృష్ట్యా, ప్రజాసేవా స్ఫూర్తితో డాక్టర్ల సమ్మెను విరమించినట్లు ఎయిమ్స్ రెసిడెంట్ డాక్టర్స్ అసోసియేషన్ (ఆర్డీఏ) పేర్కొంది. ఈ మేరకు గురువారం ఒక ప్రకటనను విడుదల చేసింది. కోల్‌కతాలో ట్రైనీ డాక్టర్‌పై దారుణ హత్యాచారానికి నిరసనగా ఎయిమ్స్ వైద్యులు సమ్మెబాట పట్టారు. అయితే ఈ కేసుపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఈ నేపథ్యంలో డాక్టర్లు సమ్మె విరమించి విధుల్లో చేరాలని భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) డీవై చంద్రచూడ్ గురువారం అభ్యర్థించారు. ఈ నేపథ్యంలో 11 రోజుల సమ్మెను విరమిస్తున్నట్లు ఎయిమ్స్ రెసిడెంట్ డాక్టర్స్ అసోసియేషన్ (ఆర్‌డీఏ) తెలిపింది. కోర్టు చర్యను అభినందిస్తున్నామని, కోర్టు ఆదేశాలకు కట్టుబడి ఉండాలని నిర్ణయించినట్లు పేర్కొంది. పేషెంట్ కేర్ తమ మొదటి ప్రాధాన్యత అని వెల్లడించింది. కాగా, ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజీ సంఘటన, దేశవ్యాప్తంగా ఆరోగ్య సంరక్షణ సిబ్బంది భద్రతకు సంబంధించిన విస్తృత సమస్యను పరిగణనలోకి తీసుకున్న సుప్రీంకోర్టుకు ఎయిమ్స్ రెసిడెంట్ డాక్టర్స్ అసోసియేషన్ ధన్యవాదాలు తెలిపింది. సుప్రీంకోర్టు అప్పీల్ మేరకు దేశ ప్రయోజనాల దృష్ట్యా, ప్రజాసేవా స్ఫూర్తితో 11 రోజుల సమ్మెను విరమించుకోవాలని నిర్ణయించినట్లు ప్రకటనలో పేర్కొంది.

## ఎయిర్ ఇండియా విమానానికి బాంబు బెదిరింపు..

ఇటివల కాలంలో దేశంలో బాంబు బెదిరింపులు ఎక్కువయ్యాయి. అనేక ప్రాంతాల్లో స్కూల్స్, మాల్స్, ఆస్పత్రులు, విమానాల్లో బాంబులు ఉన్నాయని బెదిరింపులు వస్తున్నాయి. ఈ క్రమంలోనే తాజాగా ఎయిరిండియా విమానంలో బాంబు ఉన్నట్లు బెదిరింపులు వచ్చాయి. దీంతో అప్రమత్తమైన అధికారులు ప్రయాణికులను హడావుడిగా విమానం నుంచి దించేశారు. విమానంలో బాంబు ఉందన్న సమాచారం అందిన వెంటనే అధికారులతోపాటు ప్రయాణికుల్లో భయాందోళన నెలకొంది. ఈరోజు ముంబై నుంచి తిరువనంతపురం వెళ్తున్న విమానానికి ఈ ముప్పు రావడంతో తిరువనంతపురం అంతర్జాతీయ విమానాశ్రయంలో పూర్తి అత్యవసర పరిస్థితిని అధికారులు ప్రకటించారు. ఉదయం 8 గంటలకు విమానాన్ని విమానాశ్రయంలో ల్యాండ్ చేసి, ఐసోలేషన్ బేకు తరలించినట్లు అధికారులు తెలిపారు. ప్రయాణికులను విమానం నుంచి బయటకు పంపించినట్లు చెప్పారు. విమానం తిరువనంతపురం విమానాశ్రయానికి చేరుకోగానే పైలట్ బాంబు బెదిరింపు గురించి తెలియజేసినట్లు ఆయా వర్గాలు తెలిపాయి. ఆ సమయంలో విమానంలో 135 మంది ప్రయాణికులు ఉన్నట్లు అధికారులు తెలిపారు.

# అదానీ స్కామ్‌పై విచారణ చేయండి

-మొదటిపేజీ తరువాయి

అందుబాటులోకి వచ్చాయి. సాహసోపేత నిర్ణయంతో పేదలకు భూములు పంచిన ఘనత ఇందిరమ్మకు దక్కుతుంది. దేశంలో సాంకేతిక విప్లవానికి రాజీవ్ గాంధీ నాంది పలికారు. స్థానిక సంస్థల్లో మహిళా రిజర్వేషన్ ప్రవేశ పెట్టిన మహా నేత రాజీవ్ గాంధీ. హమ్ దో.. హమారే దో అన్నట్లు మోదీ అమిత్ షా వ్యవహారం ఉంది అని' సీఎం రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

**దోపిడి దొంగలు..?**

'ప్రపంచాన్ని దోచుకునేలా మోదీ, అమిత్ షా వ్యవహార శైలి ఉంది. సెబీ చైర్ పర్సన్ తక్షణమే రాజీనామా చేయాలి. లేదంటే కేంద్ర ప్రభుత్వం తొలగించాలి. కుంభకోణంపై ఈడీ విచారణ చేయాలి. ఎంత గొప్ప స్థానంలో ఉన్నా సరే పార్టీ పిలుపునిస్తే పాటించాల్సిందే. నేను ముఖ్యమంత్రి అయినప్పటికీ ఒక కార్యకర్తగా నిరసన కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చా. ఈ దేశానికి బీజేపీ నుంచి ముప్పు ఉంది. కుంభకోణంపై బీఆర్ఎస్ నేతలు బీజేపీని ఎందుకు ప్రశ్నించడం లేదు? వాళ్ల విలీనమైతరో మలినమైతరో మాకు



సంబంధం లేదు. బీజేపీని కేసీఆర్ ఎందుకు ప్రశ్నించడం లేదు. ఈ దోపిడీ పై ట్విట్టర్ టిల్లు కేటీఆర్ ఎందుకు మాట్లాడటం లేదు. దేశ సంపదను దోచుకుంటున్న బీజేపీకి బీఆర్ఎస్ అనుకూలం అనడానికి ఇది నిదర్శనం అని' సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు.

**మీ విధానమెంటీ..?**

'జేపీసీపై బీఆర్ఎస్ విధానం ఏంటో స్పష్టం చేయాలి. రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తొలగిస్తామని బీఆర్ఎస్ నేతలు అంటున్నారు. మీ తాత ముత్తాతలు దిగొచ్చినా రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏం చేయలేరు. రాజీవ్ విగ్రహంపై చేయి వేస్తే వీపు చింతపండు అవుతుంది. ఎవరు తొలగిస్తారో రావాలి. ఏ తేదీన తీస్తారో చెప్పాలి. పదేళ్ల తరువాత వీరికి తెలంగాణ తల్లి గుర్తొచ్చింది. మాకు కనిపించే తెలంగాణ తల్లి సోనియమ్మ. ఆమె జన్మదినం డిసెంబర్ 9వ తేదీన సచివాలయం లోపల తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేస్తాం. మేం తెలంగాణ తల్లికి నిజమైన వారసులం అని నిరూపించుకుంటాం. రైతు రుణమాఫీపై బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. వీరిని నమ్ముకుని రైతులు రోడ్డెక్కొద్దు. ఈ ప్రభుత్వం ఉన్నదే మీ కోసం. పదేళ్లలో బీఆర్ఎస్ వాళ్లు ఇచ్చింది ఎంత? పది నెలల్లో మేం ఇచ్చింది ఎంత? చర్చకు సిద్ధమా..? రాజీనామా చేయాల్సి వస్తుందని హరీశ్ రావు కొత్త డ్రామాలు ఆడుతున్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి 9 సీట్లు కూడా మిగలవు అని' సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# దేశ సంపద దోపిడీకి గురికావద్దు

-మొదటిపేజీ తరువాయి

లేదంటే 14 ఎంపీ సీట్లను కాంగ్రెస్ గెలిచేదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు.

మంత్రి పొన్నం మాట్లాడుతూ.. మోడీని ఎవరు వ్యతిరేకిస్తే వాళ్లపై ఈడి దాడులు జరుగుతున్నాయని.. కానీ ఆదాని అక్రమాస్తులపై ఎందుకు విచారణ జరగడం లేదని ప్రశ్నించారు. సెబీ చైర్మన్‌ను వెంటనే విధుల నుంచి తప్పించాలని మరో మంత్రి శ్రీధర్ బాబు డిమాండ్ చేశారు. అదానీ ఆస్తులు అక్రమంగా పెంచడంపై న్యాయవిచారణ జరగాలన్నారు. అదానీ వ్యవహారంపై జేపీసీతో విచారణ జరిపించాలని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. మరో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. మోడీ ప్రభుత్వం దొంగ చాటున అదానీ గ్రూపును కాపాడుతుందన్నారు. సెబి చైర్మన్ కుటుంబసభ్యులకు అదాని గ్రూపులో వాటాలు ఉన్నాయని.. అలాంటి వారితోనే న్యాయ విచారణనకు ఆదేశిస్తే వాస్తవాలు ఎలా బయటకు వస్తాయని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ డిమాండ్ చేసినట్టు జేపీసీ వేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు.

**ఈడీ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం..**

అదానీ దోచుకున్న ఆస్తులు దేశ ప్రజలకు చెందే వరకు, జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేసే వరకు ఆందోళన కొనసాగుతుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం నాడు టీపీసీసీ పిలుపు మేరకు జరిగిన ఈడీ కార్యాలయం ముందు ధర్నాలో అయన పాల్గోన్నారు. భట్టి విక్రమార్క మాట్లాడుతూ దేశం కోసం, దేశ ప్రజల ఆస్తులు కాపాడడానికి ఈ డి కార్యాలయాల ఎదుట కాంగ్రెస్



పార్టీ చేపట్టిన ఈ కార్యక్రమం ఉన్నతమైనది.. రేపు రోడ్లపైకి ఎక్కింది కాంగ్రెస్ పార్టీ కోసం కాదు.. దేశ ప్రజల కోసం.. అఖిలభారత కాంగ్రెస్ కమిటీ ఇచ్చిన పిలుపును అందుకొని కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున కదిలి వచ్చినందుకు ధన్యవాదాలని అన్నారు. ఈ దేశ సంపద దోపిడీకి గురికావద్దు ఈ దేశ సంపద ఈ దేశ ప్రజలకు చెందాలని ప్రియతమ నాయకుడు రాహుల్ గాంధీ పెద్ద ఎత్తున గత కొద్ది సంవత్సరాలుగా పోరాటం చేస్తున్నారు. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు పాదయాత్ర చేసి ప్రధాని మోడీ.. అదాని లాంటి వాళ్లకు ఈ దేశ సంపదను ఎలా దోచిపెడుతున్నాడో పాదయాత్రలో వివరించారు. ఈ దేశ సంపద దోపిడీకి గురికాకుండా అఖిల భారత కాంగ్రెస్ నాయకత్వం అంతా నిలబడి పోరాటం చేస్తుందని ఆనాడే రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. ఈ దేశంలోని ఆస్తులు, సంపద, వనరులు కాంగ్రెస్ పార్టీ నిలబెట్టింది. వాటిని ప్రధాని మోడీ అదాని వంటి క్రోని కాపీటలిస్టులకు దోచిపెడుతున్నారు.. ఈ దేశ ప్రజల పక్షాన యావత్ కాంగ్రెస్ శ్రేణులు నిలబడాలని ఆనాడే పిలుపునిచ్చారు. రాహుల్ గాంధీ వివరంగా చెప్పినప్పుడు మొదట స్పందించకపోయినా ఇప్పుడు క్రమంగా ఒక్కొక్క అవినీతి వెలుగులోకి వస్తుంది. ప్రపంచమే ఆశ్చర్యపోయేలా హిడెన్ బర్గ్ లాంటి సంస్థ దోపిడీని వివరంగా బయట పెట్టింది. దేశ సంపదను జాగ్రత్తగా కాపాడాల్సిన సెబీ చైర్మన్ ఈ దోపిడీ లో భాగస్వామిగా ఉన్నారని హీడెన్ బర్గ్ స్వతంత్ర సంస్థ పరిశోధించి బయట పెట్టడంతో ప్రపంచమే ఆశ్చర్యపోయిం దని అన్నారు. ఆనాటి నుంచే ప్రియతమ నేత రాహుల్ గాంధీ గళం విప్పి పోరాటం చేస్తున్నారు. మేం చెప్పిందే చేయాల్సిన పనిలేదు అన్ని పార్టీలతో కలిసి జాయింట్ పార్లమెంటు కమిటీ వేయండి దేశ సంపదను కాపాడాలి అని రాహుల్ గాంధీ డిమాండ్ చేస్తే మోడీ పట్టించుకోకుండా పోయారు. ప్రధాని మోడీ పట్టించుకోకపోవడంతోనే తప్పని పరిస్థితుల్లోనే అఖిలభారత కాంగ్రెస్ కమిటీ ఈడీ కార్యాలయాలు ఎదురుగా ధర్నాకు పిలుపునిచ్చింది. ఈ దేశ సంపదను కాపాడాల్సిన బాధ్యత మనందరి పైన ఉంది, దేశ సంపదను కాపాడే బాధ్యతను భుజస్కందాలపై వేసుకొని ఈరోజు దేశవ్యాప్తంగా ఈడీ కార్యాలయం ఎదుట, రాష్ట్రంలో పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏకోన్ ముఖంగా మంత్రులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు కాంగ్రెస్ సీన్లు పెద్ద ఎత్తున పాల్గొన్నందుకు ధన్యవాదాలని అన్నారు.

# ప్రజాపాలనలో ప్రశ్నించడమే పాపమా..

ప్రజాపాలనలో ప్రశ్నించటమే పాపమా అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిలదీశారు. రైతులు, విద్యార్థులు, జర్నలిస్టులు, ప్రజా ప్రతినిధులు ఎవరు ప్రశ్నించినా.. అయితే పోలీసులు లేదంటే మీ గుండాలను ప్రయోగిస్తారా అని ప్రశ్నించారు. హామీలు అమలు చేయాలంటే బెదిరింపులు, బ్లాక్ మెయిళ్లు, దాడులు, కేసులు పెట్టడమేంటని మండిపడ్డారు. ఇందిరమ్మ రాజ్యమంటే ఆనాటి ఎమర్జెన్సీని అప్రకటితంగా అమలు చేయటమేనా అని ప్రశ్నించారు. ఇలాంటి తాటాకు చప్పళ్లకు తెలంగాణా భయపడదని కేటీఆర్ స్పష్టం చేశారు. గుర్తు పెట్టుకో మిస్టర్ చీ(ప్)ఫ్ మినిస్టర్ ఎంత అణిచివేస్తే అంత ఎదురు తిరుగుతామని హెచ్చరించారు. ఏడాది కూడా తిరగకముందే ఇంత ఫ్రస్ట్రేషనా? అని ప్రశ్నించారు. ఇది ఆరంభమే అని ముందున్నది ముసళ్ల పండగ అని వ్యాఖ్యానించారు. రుణమాఫీ పై ప్రశ్నిస్తేనే బెదిరిపోతున్నారు, భయపడుతున్నారని.. ఇంకా మీ ఆరు గ్యారంటీలు 420 హామీల గురించి అడిగితే ఏమైపోతారో అని ఎద్దేవా చేశారు. పరిపాలన అంటే పచ్చి బూతులు, పిచ్చి మాటలు అనుకున్నావా అని కేటీఆర్‌ను నిలదీశారు. పూర్వాశ్రమంలో ప్రవర్తించినట్లే ప్రవరిస్తే అందలమెక్కించటానికి ఇది కాంగ్రెస్ పార్టీ కాదు తెలంగాణ అని అన్నారు. నువ్వు ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు ప్రజలు నిన్ను వదలరని అన్నారు. వారికి బీఆర్ఎస్ అండగా ఉంటదని.. వెంటాడుతది.. వేటాడుతదని స్పష్టం చేశారు. ఈ దాడులు, దౌర్జన్యాలు, కేసులు, బెదిరింపులు బీఆర్ఎస్ కు కొత్త కాదని కేటీఆర్ అన్నారు. నీకన్నా తీస్ మార్ ఖాన్ లే ఇలాంటి ఎన్నో ప్రయత్నాలు చేసి ఆగమైపోయిన్రు అని రేవంత్ రెడ్డికి గుర్తుచేశారు. కాంగ్రెస్ కు ఇచ్చిన హానీమూన్ సమయం అయిపోయిందని తెలిపారు. ఇక ప్రజా క్షేత్రంలో మిమ్మల్ని కడిగేసేందుకు బీఆర్ఎస్ శ్రేణులు సిద్ధంగా ఉన్నాయని



హెచ్చరించారు. ఇంకా కేసులే పెట్టుకుంటావో‰%తల పట్టుకుంటావో ఛాయిస్ నీకే అని తెలిపారు. అధికార పక్షమైనా‰%ప్రతి పక్షమైన ప్రజల కోసం తమ పోరాటం మాత్రం ఆగదని పేర్కొన్నారు.

**సరైన సమయంలో ప్రజల్లోకి కేసీఆర్.. అందుకే కాంగ్రెస్‌కి వణుకు: కేటీఆర్**

కాంగ్రెస్ సర్కార్ అన్ని రంగాల్లో విఫలమవుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీరామారావు విమర్శించారు. సర్కార్ వైఫల్యాలను మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత ఎప్పటికప్పుడు గమనిస్తున్నారని.. సరైన సమయంలో ఆయన ప్రజల్లోకి వస్తారని కేటీఆర్ స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో ఆయన మాట్లాడుతూ.. రుణమాఫీ చేయకుండా ప్రభుత్వం పంచాయితీ ఎన్నికలకు వెళ్తుందని అనుకోవడం లేదని అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించడానికి ప్రభుత్వం భయపడుతోందని విమర్శించారు. "బీసీ కులగణన చేసిన తర్వాత ఎన్నికలకు వెళ్తామని కాంగ్రెస్ చెప్పింది. సెప్టెంబర్ రెండో వారం నుంచి హామీ అమలుచేయాలని నిరసనలు తెలుపుతాం. సంపూర్ణ రుణమాఫీ చేయడానికి ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవు. మేం అడగకపోతే ప్రభుత్వం రైతు భరోసా ఇవ్వదు. రైతులు తిరగబడతారనే ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మధిరలో ఇవాళ జరగాల్సిన కార్యక్రమాన్ని రద్దు చేసుకున్నారు. భట్టి చెప్పినట్లు రైతుల ఖాతాల్లో కేవలం రూ.7 వేల 500 కోట్లు మాత్రమే జమ అయ్యాయి. బీఆర్ఎస్ సర్కార్ దిగిపోయే సమయానికి రెవెన్యూ మిగులు రూ.5 వేల 300 కోట్లు ఉంది. అసెంబ్లీ సమావేశాల్లో రెవెన్యూ మిగులుపై ప్రభుత్వాన్ని నిలదీశాం. కానీ సీఎం రేవంత్ రెడ్డి బజారు భాష మాట్లాడి విషయాన్ని పక్కదోవ పట్టించారు" అని కేటీఆర్ పేర్కొన్నారు.

**అదానీని అడుగుపెట్టనివ్వని కేసీఆర్..**

అదానీ సంస్థలను కేసీఆర్ తెలంగాణలో అడుగుపెట్టనివ్వలేదని కేటీఆర్ అన్నారు. "అదానీ విషయంలో రాహుల్ గాంధీకి, రేవంత్ రెడ్డికి తేడాలు ఉన్నాయి. ఆయనపై సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నాం. అదానీ కంపెనీతో పాత బస్తీలో కరెంటు బిల్లులు వసూలు చేయిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉన్న చోట అదానీ కంపెనీకి అవకాశం కల్పిస్తున్నారు. తెలంగాణ తల్లి అంటే అందరికి రోల్ మోడల్. సెక్రటేరియట్ ముందు రాష్ట్ర ప్రజలకు ఆమోదయోగ్యమైన తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాలని బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు నిర్ణయించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తెలంగాణ బిడ్డ అంజయ్యను అవమానించిన మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని సచివాలయం ముందు ఎలా పెడతారు. తెలంగాణ చరిత్రలోంచి కేసీఆర్‌ని ఎవరూ చెరిపేయలేరు. ముఖ్యమంత్రిగా రేవంత్ సాధించిన రికార్డ్ ఏదైనా ఉందా అంటే అది ఢిల్లీకి వెళ్లడమే. సీఎంగా ఇప్పటివరకు ఆయన 20 సార్లు దేశరాజధానికి వెళ్లారు. ఇదొక్కటే రేవంత్ సాధించిన ఘనత" అని కేటీఆర్ విమర్శనాస్త్రాలు సంధించారు.

# ఎల్‌ఆర్ ఎస్ కోసం కసరత్తు...

**హైదరాబాద్ :** ఎల్‌ఆర్ఎస్ (లే అవుట్ల క్రమబద్ధీకరణ) దరఖాస్తులను పరిష్కరించటంపై తెలంగాణ ప్రభుత్వం ఫోకస్ చేస్తోంది. మూడు నెలల్లోనే ఈ దరఖాస్తులను క్లియర్ చేయాలనే ఉద్దేశ్యంతో సర్కార్ ఉంది. ఇదే విషయంపై అధికారులకు ఆదేశాలు కూడా అందాయి. సాధ్యమైనంత త్వరగా దరఖాస్తులను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. 75 శాతం దరఖాస్తులకు సంబంధించిన పూర్తి వివరాలు లేనట్లు తేలటంతో? ఇటీవలే దరఖాస్తుదారులకు మరో అవకాశం కూడా కల్పించింది. కావాల్సిన పత్రాలను ఆన్ లైన్ లోనే సమర్పించేలా.. సవరణకు ఛాన్స్ ఇచ్చింది. వెబ్ సైట్ లో సిటిజన్ లాగిన్ ను కూడా అందుబాటులోకి తీసుకొచ్చింది. 2020లో ఎల్‌ఆర్ఎస్ స్కీమ్ ను తీసుకొచ్చారు. ఇందుకోసం గ్రామాలు, పట్టణాల్లో భారీగా దరఖాస్తులు వచ్చాయి. ఈ స్కీమ్ లో భాగంగా?అక్రమ లేఅవుట్లు, ప్లాట్ల క్రమబద్ధీకరణకు అవకాశం కల్పించారు. ఈ ప్రక్రియపై తీవ్రస్థాయిలో విమర్శలు రాగా? గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాస్త వెనక్కి తగ్గింది. ఆ తర్వాత ఎల్‌ఆర్ఎస్ విషయంలో పెద్దగా ముందుకు వెళ్లలేదు. అయితే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ?ఎల్‌ఆర్ఎస్ దరఖాస్తులపై ఫోకస్ పెట్టింది. సాధ్యమైనంత త్వరగా వీటిని పరిష్కరించాలని యోచిస్తోంది. 2020 ఏడాదిలో చాలా మంది తమ ప్లాట్లకు సంబంధించి ఎల్‌ఆర్ఎస్ కు దరఖాస్తు చేసుకున్నారు. రూ. 1000 ఫీజును కూడా చెల్లించారు. ప్రస్తుతం ఈ దరఖాస్తులను పరిష్కరించే దిశగా అడుగులు పడుతున్న క్రమంలో? చాలా మందికి ఎల్‌ఆర్ఎస్ నెంబర్ తెలియటం లేదు. ఇందుకు సంబంధించిన పత్రాలు కూడా దొరకటం లేదని చెబుతున్నారు. అయితే ఎల్‌ఆర్ఎస్ నెంబర్ ను సింపుల్ గా తెలుసుకునే అవకాశం ఉంది. ఇందుకు కేవలం దరఖాస్తు చేసుకున్న సమయంలో ఫోన్ నెంబర్ ఉంటే సరిపోతుంది.

## ప్రజాపాలనలో నాయకులు, జర్నలిస్టులపై దాడులు చేస్తారా.. హరీశ్‌రావు ఫైర్



రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గంలోని తిరుమలగిరి పట్టణంలో మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్, బీఆర్ఎస్ కార్యకర్తలపై కాంగ్రెస్ నేతలు దాడి చేయడాన్ని మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు. కారు అద్దాలు ధ్వంసం చేసి రాళ్లు, కోడిగుడ్లతో దాడి చేయడం దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. సో కాల్డ్ ప్రజాపాలనలో నాయకులు, జర్నలిస్టులపై దాడులు చేస్తారా అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హరీశ్‌రావు ప్రశ్నించారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇదేనా అని నిలదీశారు. బీఆర్ఎస్ పాలనలో ఏనాడు ఇలాంటి దాడులు జరగలేదని అన్నారు. ప్రజా సమస్యల పట్ల ప్రశ్నించే గళాలను రేవంత్ సర్కారు అణిచివేసే ప్రయత్నం చేస్తున్నదని మండిపడ్డారు. తిరుమలగిరి పట్టణంలో దాడి చేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని రాష్ట్ర డీజీపీని హరీశ్‌రావు కోరారు. కాంగ్రెస్ పిట్ట బెదిరింపులకు బీఆర్ఎస్ పార్టీ భయపడదని అన్నారు. నాయకులు, కార్యకర్తలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు నెరవేర్చేదాక, రైతులందరికీ రుణమాఫీ పూర్తి చేసే దాకా పోరాటం కొనసాగిమని తెలిపారు. ఎక్కడిక్కడ నిలదీస్తామని చెప్పారు.

## 40 వేల డ్రగ్స్ ఎడిక్ట్స్

-మొదటిపేజీ తరువాయి

వుందన్నారు. అలాగే పల్లెబాటలో కూడా డ్రగ్స్ కట్టడిపై సామాజిక బాధ్యతగా ప్రతీ ఒక్కరూ దృష్టి సారించాల్సిన అవసరం వుందన్నారు. తెలిసో తెలియకో డ్రగ్ మాఫియా ట్రాప్‌లో పడకుండా యువత అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎంతో భవిష్యత్ వున్న పిల్లలు డ్రగ్స్‌కు బానిసవరం చూస్తే బాధేస్తుందన్నారు. అలాంటి వారిలో పరివర్తను తీసుకురావడం ముఖ్యమన్నారు. ఆదిశగా చర్యలు చేపడుతున్నామన్నారు సందీప్ శాండిల్య. డ్రగ్స్,గంజాయి మాఫియాపై ఉక్కుపాదం మోపుతున్నారు. తనిఖీల్లో భారీగా సరుకుపట్టుపడుతోంది. అరెస్టులతో పాటు కేసుల సంఖ్య పెరుగుతూ ఉంది. రెండేళ్లలో తెలంగాణను డ్రగ్ ఫ్రీ రాష్ట్రంగా తయారవుతుందనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు టీజీ న్యాబ్ డైరెక్టర్ సందీప్ శాండిల్య. డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం టీవీ9 చేస్తోన్న కృషిని ఆయన అభినందించారు. తెర వెనుకనైనా సరే పబ్‌ల్లో నైనా సరే..పల్లెబాటలో నైనా సరే ఎక్కడ డ్రగ్స్ వాడిన మక్కెలిరగొట్టి జైలుపాలు చేయడం ఖాయం. . డ్రగ్స్ కొన్నా అమ్మినా బట్వాడా చేసిన వాడినా ఇట్టే గుర్తించేలా ప్రపంచంలోనే అత్యున్నతమైన టెక్నాలజీ తెలంగాణలో అందుబాటులో ఉందిప్పుడు. హైదరాబాద్ మహానగరాన్ని గంజాయి విముక్త నగరంగా మార్చేందుకు అటు ఎక్సైజ్ ఎన్‌పోర్స్‌మెంట్ అధికారులు ఇటు తెలంగాణ నార్కోటిక్ పోలీసులు సంయుక్తంగా నడుం బిగించారు. వాళ్లు చేపట్టిన ఆపరేషన్ ధూల్‌పేట్ సత్ఫలితాలు ఇస్తోంది. గంజాయికి అడ్డాగా మారిన ధూల్‌పేట్‌ను గంజాయి రహిత ప్రాంతంగా మార్చడానికి అధికారులు వరుస దాడులు జరుపుతున్నారు. దీంతో గంజాయి ముఠాలు హడలెత్తిపోతున్నాయి. ఆపరేషన్ ధూల్‌పేట్ ముగియడానికి మరో పది రోజుల టైమ్ ఉన్నా?అంతకుముందే అక్కడినుంచి పెట్టెబేడా సర్దుకుని పారిపోతున్నాయి గంజాయి మాఫియా గ్యాంగ్స్.

**గంజాయి మాఫియా గడ్డ ధూల్‌పేట్..!**

హైదరాబాద్‌లో గంజాయి మాఫియా గడ్డ ధూల్‌పేట్. దాని అడ్డాగానే నగరం అంతటా గంజాయి అమ్మకాలు జరుగుతుంటాయి. ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డిపార్ట్‌మెంట్ ప్రతిష్టాత్మకంగా ఈ ఆపరేషన్ చేపట్టింది. పోలీసులు.. సీరియస్ యాక్షన్ ప్లాన్‌తో రంగంలోకి దిగడంతో గంజాయి సరఫరాదారులు ధూల్‌పేట్ వదిలి పారిపోతున్నారు. నెల రోజుల పాటు చేపట్టిన ఈ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా ధూల్‌పేట్‌కు వెళ్లి మరీ అక్కడ తనిఖీలు చేస్తున్నారు అధికారులు. అయితే ధూల్‌పేట్ కేంద్రంగా స్థానికుల కంటే ఇతర రాష్ట్రాలకు చెందినవారే ఎక్కువగా గంజాయి అమ్మకాలు చేస్తున్నట్లు ఎక్సైజ్ పోలీసుల విచారణలో బయటపడింది. ఆగస్టు 1న మొదలు పెట్టిన ఈ స్పెషల్ డ్రైవ్, ఈ నెలాఖరు దాకా సాగుతుంది. ధూల్‌పేట్‌లో గంజాయి ముఠాల డేటా మొత్తం సేకరించిన తర్వాతే దాడులు మొదలు పెట్టారు అధికారులు. ఇదే క్రమంలో గత 20 రోజుల్లో 29 కేసులు నమోదు చేసి 98.6 కిలోల గంజాయిని సీజ్ చేశారు. ఇప్పటివరకు జరిపిన దాడుల్లో 106మంది గంజాయి దందాలో పాల్గొంటున్నట్లు పోలీసులు గుర్తించారు. వీరిలో 63మందిని అరెస్ట్ చేయగా 53మంది పరారీలో ఉన్నారు. వాళ్లను అదుపులోకి తీసుకోవడానికి ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపారు ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు. నిత్యం ఇదే దందాలో మునిగి తేలుతున్న 28మందిని బైండోవర్ చేసి, 43మందిపై చార్జిషీట్‌ను ఫైల్ చేశారు అధికారులు.

**అజ్ఞాతంలోకి గంజాయి బ్యాచ్**

ధూల్‌పేట్‌లోని గంజాయి గ్యాంగుల్లో 250మంది వరకు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఆపరేషన్ ధూల్‌పేట్ ప్రారంభం కాగానే?వాళ్లలో సగం మంది అజ్ఞాతంలోకి వెళ్లిపోయారని ఎక్సైజ్ పోలీసులు చెబుతున్నారు. వీళ్లు తిరిగి యాక్టివ్ అయ్యే అవకాశం ఉండడంతో?ధూల్‌పేట్‌పై నిరంతర నిఘా పెట్టాయి ఎక్సైజ్ వర్గాలు. ఈ నెలాఖరు కల్లా ధూల్‌పేట్‌లో గంజాయి దందా ఖేల్ ఖతం చేయడానికి పక్కా ప్లాన్‌తో ముందుకు వెళుతున్నారు అధికారులు

## హాట్ టాపిక్‌గా జన్వాడ ఫామ్ హౌస్


**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాల్లో రోజుకో అంశం తెరపైకి వస్తోంది. బుధవారం జన్వాడ ఫామ్ హౌస్ అంశం హాట్ టాపిక్ అయింది. కొద్ది రోజులుగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ చెరువు శిఖం భూముల్లో కట్టిన నిర్మాణాలను వరుసగా కూల్చుతూ పోతున్నారు. ఈ క్రమంలో బుధవారం కూల్చబోయేది జన్వాడలోని కేటీఆర్ ఫామ్ హౌసేనని విస్తృతంగా ప్రచారం జరిగింది. దీంతో ప్రదీప్ రెడ్డి బీఆర్ఎస్ నేత హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తన ఫామ్ హౌస్ కూల్చే ప్రయత్నంలో ఉన్నారని అడ్డుకోవాలని కోరారు. అదే సమయంలో తెలంగాణ భవన్ లో మీడియా సమావేశం నిర్వహించిన కేటీఆర్ తనకు ఎలాంటి ఫామ్ హౌస్‌లు లేవని స్పష్టం చేశారు. జన్వాడ ఫామ్ హౌస్ లీజుకు మాత్రమే తన మిత్రుని వద్ద తీసుకున్నానన్నారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నేతగా ఉన్న సమయంలో.. పీసీసీ అధ్యక్షుడిగా కూడా నియమితులు కాక ముందు ఓ సారి సంచలన ప్రకటన చేశారు. మీడియాను తీసుకెళ్లి ఓ అద్భుతం చూపిస్తానన్నారు. అలా మీడియా ప్రతినిధుల్ని తీసుకుని జన్వాడ గ్రామం వద్దకు వెళ్లారు. అక్కడ ఫామ్ హౌస్ ను మీడియా ప్రతినిధులకు చూపించారు. పోలీసులకు దగ్గరకు వెళ్లనీయకపోవడంతో.. అక్కడ డ్రోన్ ఎగురవేసి ఆ దృశ్యాలను మీడియా ప్రతినిధులకు చూపించారు. ఆ ఫామ్ హౌస్ కేటీఆర్‌దేనని ఆరోపించారు. అయితే అలా డ్రోన్ ఎగురవేసినందుకు ఆయనపై అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం కేసు పెట్టి జైలుకు పంపింది. చాలా రోజుల తర్వాత రేవంత్ రెడ్డికి బెయిల్ వచ్చింది. తర్వాత రేవంత్ రెడ్డి ఆ ఫామ్ హౌస్ నిబంధనలకు విరుద్ధంగా కట్టారని గ్రీన్ ట్రిబ్యూనల్‌లోనూ పిటిషన్ వేశారు. అప్పట్లోనే కేటీఆర్ ఆ ఫామ్ హౌస్ తనది కాదని స్పష్టం చేశారు. కానీ కాంగ్రెస్ మాత్రం.. ఆ ఫామ్ హౌస్ కేటీఆర్‌దేనని.. కొన్ని భూములు ఆయన భార్య శైలిమ పేరుపై ఉంటే.. మరికొన్ని బినామీల పేరుపై ఉన్నాయని ఆరోపిస్తున్నాయి. జన్వాడలో మాజీ మంత్రి కేటీఆర్ పేరు మీద ఎలాంటి భూములు లేవు. కానీ ఆయన భార్య శైలిమ పేరు మీద కొన్ని భూములు ఉన్నాయి. ఫామ్ హౌస్ ఉన్న భూమి ప్రదీప్ రెడ్డి అనే వ్యక్తి పేరు మీద ఉంది. ఆ చుట్టుపక్కల కూడా మరికొంత మంది ఇతర వ్యక్తులు కొనుగోలు చేశారు. అయితే వీరంతా కేటీఆర్ బినామీలని కాంగ్రెస్ పార్టీ ఆరోపణ.

## సంపాదకీయం

# గ్రామాల నుండి తరలిపోతున్న యువత

గ్రామాల్లో నివసిస్తున్న యువతలో 70 నుండి 85 శాతం మంది ప్రస్తుతం చేస్తున్న పనుల నుండి దూరం కావాలని కోరుకుంటున్నట్లు "స్టేట్ ఆఫ్ రూరల్ యూత్ ఎంప్లాయ్‌మెంట్ రిపోర్టు 2024" తెలిపింది. దేశంలోని 21 రాష్ట్రాల్లో మూడు సంస్థలకు చెందిన నిపుణులు వేల్కది యువతను సర్వే చేసి వారి అభిప్రాయాల ఆధారంగా ఈ రిపోర్టును ప్రకటించారు. వ్యవసాయం తమ భవిష్యత్ గ్యారంటీ కాదని గ్రామీణ యువత భావిస్తున్నది. వ్యవసాయం, గ్రామీణ స్వయం ఉపాధి రంగాల్లో పని చేయడానికి దేశ యువత సుముఖంగా లేరు. పట్టణాల్లో ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో ఉద్యోగాలు లేదా చిన్న వ్యాపారాలు చేసుకోవాలని యువకుల్లో 90 శాతం, యువతుల్లో 50 శాతం మంది భావిస్తున్నారు. ఇంత పెద్ద సంఖ్యలో గ్రామాల నుండి వెళ్లిపోవడానికి లేదా వ్యవసాయం నుండి దూరం కావడానికి యువత ఎందుకు సిద్ధపడుతున్నారనే ఆందోళన మన పాలకులకు లేదు. వారి భవిష్యత్‌కు గ్రామంలో గ్యారంటీ ఇవ్వడానికి మన పాలకులకు శ్రద్ధ లేదు. అలా వుండి వుంటే ఈ సర్వేను తీవ్రంగా పరిగణించి, పరిష్కార చర్యలు వెంటనే చేపట్టి వుండేవారు. కానీ మన పాలకులు నిర్లక్ష్యంలో నీరో చక్రవర్తికి, మాటల్లో ఉత్తమ కుమారునికి వారసులు. ప్రపంచబ్యాంకు అభివృద్ధి 2024 లెక్కల ప్రకారం దేశ జనాభాలో 63.64 శాతం మంది గ్రామాల్లో నివసిస్తున్నారు. వీరిలో 20-30 సంవత్సరాల మధ్య వయసు గల యువత 68 శాతం మంది వున్నారు. 18 నుండి 35 సంవత్సరాల లోపు వున్న గ్రామీణ యువకుల్లో 77.1 శాతం మంది, యువతుల్లో 66.2 శాతం మంది స్థానికంగా దొరుకుతున్న పనులతో ప్రస్తుతం ఉపాధి పొందుతున్నారు. అయితే యువకుల్లో 82 శాతం మంది, ముఖ్యంగా 18-25 సంవత్సరాల యువకుల్లో 84.7 శాతం మంది, అలాగే యువతుల్లో 72 శాతం మంది, అందులో 18-25 మధ్య వయస్కులలో 74.2 శాతం మంది ప్రస్తుతం చేస్తున్న పనుల్లో కొనసాగడానికి ఇష్టపడడం లేదని ఈ సర్వే తెలిపింది. దీనికి ప్రధాన కారణాలు వ్యవసాయ దిగుబడులు ఏడాదికేడాది తగ్గిపోతున్నాయని 68 శాతం మంది, తమ కుటుంబాన్ని పోషించు కోవడానికి అవసరమైనంత భూమి లేదని 46 శాతం మంది, కుటుంబ అవసరాలకు సరిపడ ఆదాయం వ్యవసాయం నుండి రావడం లేదని 63 శాతం మంది యువత అభిప్రాయపడినట్లు ఈ నివేదిక ప్రకటించింది. తరతరాలుగా వెంటా డుతున్న సామాజిక వివక్ష కూడా గ్రామాల నుండి యువత వెళ్లిపోవాలనుకోవడానికి మరో ముఖ్య కారణంగా వుంది. వ్యవసాయ రంగం నేడు ఎదుర్కొంటున్న అన్ని కష్టాలకు ప్రధాన కారణం ఆ రంగం పట్ల మన స్వదేశీ పాలకుల విధానాలే. భూ సమస్య పరిష్కరించకుండా గ్రామీణాభివృద్ధి సాధ్యం కాదని తెలిసి భూసంస్కరణలను ఉద్దేశపూర్వకంగా నిర్వీర్యం చేశారు. భూస్వామ్య కుటుంబాల దగ్గర వున్న భూమిని పంపిణీ చేయకుండానే వారిని ఆధునిక పెట్టుబడిదారులుగా, పెద్ద వ్యాపారులుగా మార్చారు. వ్యవసాయ విధానాల పేరుతో గ్రామాల్లోని కొద్దిమందిని ధనిక రైతులుగా మార్చి%ౌ%అసంఖ్యాకంగా వున్న చిన్న, సన్నకారు రైతుల, వ్యవసాయ కార్మికుల జీవితాలను మరింతగా దిగజార్చారు. విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు లేకుండా వ్యవసాయం చేయడం సాధ్యంకాదు. వీటికి తోడు గిట్టుబాటు ధరలు లేకపోవడం, విద్యా వైద్యం, కుటుంబ అవసరాలు, ఆపదల లాంటి ప్రతి సందర్భంలోనూ అప్పు తప్ప మరో గత్యంతరంలేని పరిస్థితి ఏర్పడింది. వీటన్నింటివల్ల ఒకవైపు రైతుల ఆత్మహత్యలు, మరోవైపు కూలీల వలసలు పెరిగాయి. తరతరాలుగా గ్రామాలను వెంటా డుతున్న కుల వివక్ష, సామాజిక అంతరాల దుర్భర పరిస్థితుల్లో పుట్టి పెరుగుతున్న యువత ఇదే కష్టాలను అనుభవించడానికి ఎందుకు సిద్ధ పపడతారు? అందుకే గ్రామాల నుండి యువతరం తరలిపోతున్నది. ప్రతి ముగ్గురిలో ఒకరు వలస వెళుతున్న పరిస్థితికి చేరాం. గ్రామాల నుండి వలస వస్తున్న ఈ యువతను ఇముడ్చుకునే స్థితి మన నగరాలకు, పట్టణాలకు వుందా? అంతర్రాష్ట్ర రైళ్ళలో జనరల్ బోగీలతో పాటు రిజర్వేషన్లలో ప్రతిరోజు వేలాది యువత పనుల కోసం ఒక మూల నుండి మరో మూలకు వలసలు వెలుతున్న దృశ్యాలు చూస్తూనే వున్నాము. గ్రామాల నుండి వెలుతున్న యువత ఎక్కువ భాగం బొంబాయి, కలకత్తా, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, పూణే, సూరత్ లాంటి నగరాలకు చేరుకుంటున్నారు. కేరళ, మన రాష్ట్రంలోని రాయలసీమ జిల్లాల నుండి గల్ఫ్ దేశాలకు కూడా వలస వెళుతున్నారు. ఇలా వలస వెళ్లిన వారికి సరైన ఉపాధి అవకాశాలు, వేతనాలు, కనీస సౌకర్యాలు, కార్మిక చట్టాల లాంటివి ఏవీ అమలు కావడంలేదు. దేశ స్థూల ఆదాయం పెరుగుతుందని పాలకులు చెబుతుంటే మరోవైపు ఉపాధి అవకాశాలు తగ్గిపోతున్నట్లు అనేక నివేదికలు చెబుతున్నాయి. పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే ప్రకారం 2022 నాటికి వ్యవసాయం, దాని అనుబంధ రంగాల్లో 53.4 శాతం, తయారీ రంగంలో 19.4, నిర్మాణ రంగంలో 20.5, వ్యాపారాల్లో 15.0, ఎలక్ట్రిసిటీ, గ్యాస్ వాటర్ సరఫరాలో 0.7, గనులు, క్వారీల్లో 0.5, హోటళ్లు, రెస్టారెంట్లలో 2.7, ట్రాన్స్‌పోర్ట్ 5.6, ఐ.టి ఇతర సేవా రంగాల్లో 3.4 శాతం మంది ఉపాధి పొందుతున్నారు. 2019 నుండి 2022 నాటికి ఇదే రంగాల్లో ఉపాధి అవకాశాలు గణనీయంగా తగ్గినట్లు ఇండియన్ ఎంప్లాయ్‌మెంట్ 2024 రిపోర్టు ప్రకటించింది. 22 సంవత్సరాల వయసు వున్న యువతలో 83 శాతం మంది ఉపాధి సమస్యను ఎదుర్కొంటున్నారని, ఉపాధి పొందుతున్న ఆ కొద్దిమందికి కూడా కనీస వేతనాలు అందడం లేదని ఈ నివేదిక స్పష్టం చేసింది. అజీమ్ ప్రేమ్‌జీ యూనివర్శిటీ నివేదిక ప్రకారం రెగ్యులర్ వేతనాలు పొందుతున్న కార్మికుల్లో 57 శాతం మంది నెలకు పది వేలు, క్యాజువల్ కార్మికుల్లో 59.3 శాతం మంది ఐదు వేల నుండి ఏడున్నర వేలు మాత్రమే వేతనాలుగా పొందుతున్నారు. గ్రామాల్లో భూ సమస్యను పాలకులు పరిష్కరించకపోవడం యువత పట్టణాలకు తరలి వెళ్లడానికి కారణమైతే, పట్టణాల్లో చిన్న, మధ్య తరహా పరిశ్రమల పట్ల పాలకుల విధానాలు ఉపాధి తగ్గడానికి మరో కారణం. వ్యవసాయేతర రంగాల్లో ఉపాధి పొందుతున్న వారిలో 74.31 శాతం మంది చిన్న, మధ్యతరహా పరిశ్రమల్లోనే వుంటున్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు ఇది వెన్నెముకగా ఈ పరిశ్రమలు ఉన్నాయి. వీటికి తగిన ప్రోత్సాహాలు, రాయితీలు ఇవ్వాల్సిన పాలకులు వీటిని దేశీయ, విదేశీ కార్పొరేట్ కంపెనీలకు బలిపెడుతున్నాయి. భవన నిర్మాణం, ఆటో, టాక్సీ, ఇంటి పని, షాపు గుమస్తాలు, వాచ్‌మెన్లు లాంటి పనులకు పోటీ పెరిగి వేతనాలు తగ్గిపోతున్నాయి. పట్టణాల్లో గృహ వసతి ఒక పెద్ద సమస్యగా వుంది. విద్యా వైద్యం, పౌరసేవల నుండి ప్రభుత్వాలు తప్పుకోవడంతో పట్టణ పేదలపై భారాలు పెరుగుతున్నాయి. గ్రామీణ కష్టాల నుండి కనీస విముక్తి పొందడానికి పట్టణాలకు వచ్చిన యువతకు ఇక్కడ తగ్గుతున్న ఉపాధి అవకాశాలు, వేతనాలు వారి జీవితాలను మరింత ఛిద్రం చేస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ సమస్యను పరిష్కరించకుండా, పట్టణ ప్రాంతాల్లో ఉపాధి ఆధారిత పరిశ్రమలను అభివృద్ధి చేయకుండా దేశాభివృద్ధి గురించి ఎన్ని కబుర్లు చెప్పినా అవి యువత ఆశలను నెరవేర్చలేవు. ఎన్నికల సమయంలో ప్రకటించే సంక్షేమ పథకాలు తాత్కాలికంగా ఆకలిని వాయిదా వేయగలవే కానీ, ఆకలిని తీర్చలేవు. దేశం నిజమైన స్వావలంబన సాధించాలంటే వ్యవసాయం, పరిశ్రమల అభివృద్ధికి పాలకులు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి. అందుకు యువత ఉద్యమాలకు సిద్ధం కావాలి.

# ఆంధ్రులకు గర్వకారణం ఆంధ్రకేసరి



టంగుటూరి ప్రకాశం పంతులు సుప్రసిద్ధ స్వాతంత్ర్య సమర యోధులు, ఆంధ్ర రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రి. నిరుపేద కుటుంబంలో పుట్టి, వారాలు చేసుకుంటూ చదువుకుని, ఆంధ్ర రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి అయిన కృషీవలుడు. 1940, 50లలోని ఆంధ్ర రాజకీయాల్లో ప్రముఖంగా వెలుగొందిన వ్యక్తుల్లో ప్రకాశం ఒకరు. మద్రాసులో సైమన్ కమిషన్ వ్యతిరేక ప్రదర్శనలో తుపాకి కెదురుగా గుండెనుంచి ఆంధ్రకేసరి అని పేరు పొందినవారు. ప్రత్యేకాంధ్ర రాష్ట్ర సాధనలో నిర్ణాయక పాత్ర పోషించారు. టంగుటూరి ప్రకాశం 1872 ఆగష్టు 23 న ఇప్పటి ప్రకాశం జిల్లా వినోద రాయుని పాలెము గ్రామంలో నియోగి బ్రాహ్మణులైన సుబ్బమ్మ, గోపాల కృష్ణయ్య దంపతులకు జన్మించారు. పదకొండో యేట తండ్రి మరణించడంతో, పిల్లలను తీసుకుని తల్లి ఒంగోలు చేరింది. ఒంగోలులో ఆమె భోజనశాల నడప వలసి వచ్చింది. ఆ రోజుల్లో ఇలాంటి వృత్తి చేసే వారిని సమాజంలో చాలా తేలికగా చూసేవారు. పూటకూళ్ళ వ్యాపారం చేసే తల్లి సంపాదన చాలక, ప్రకాశం ధనికుల ఇళ్ళల్లో వారాలకు కుదిరారు. పిన్న వయసులోనే ప్రకాశం నాటకాలు వేసేవారు. వల్లూరులో ప్రకాశం ప్రాథమిక విద్య సాగింది. అల్లరి చిల్లరి సావాసాల వల్లా, నాటకాల వ్యాపకం వల్లా, ప్రకాశానికి మెట్రిక్ పాస్ అవడం కష్టమయ్యింది. మిషను పాఠశాల ఉపాధ్యాయుడైన ఇమ్మానేని హనుమంతరావు నాయుడు చలవతో ప్రకాశం ఫీజు లేకుండా ప్రీ మెట్రిక్ లో చదివారు. నాయుడు రాజమండ్రికి నివాసం మారుస్తూ, ప్రకాశాన్ని తనతో తీసుకువెళ్ళి, అక్కడ ఎఫ్.ఏ.లో చేర్పించారు. తరువాత మద్రాసుకు పంపించి, న్యాయశాస్త్రం చదివించారు. ప్రకాశం 1890లో తన అక్క కూతురైన హనుమాయమ్మను పెళ్ళి చేసుకున్నారు. ఆ తరువాత కొద్దికాలం పాటు ఒంగోలులో న్యాయవాద వృత్తి చేసి, 1894లో మళ్ళీ రాజమండ్రి చేరారు. వృత్తిలో పేరూ, పుష్కలంగా సంపద సంపాదించారు. తన 35వ ఏట రాజమండ్రి పురపాలక సంఘానికి అధ్యక్షుడయ్యారు. అప్పట్లో ప్రకాశం సెకండ్ గ్రేడ్ ప్లీడరు. కనుక పై స్థాయి కోర్టులలో వాదించడానికి అర్హత లేదు. బారిస్టరులకు మాత్రమే ఆ అర్హత ఉండేది. ఒకసారి ప్రకాశం ప్రతిభ గమనించిన ఒక బారిస్టరు ప్రకాశాన్ని కూడా బారిస్టరు అవమని ప్రోత్సహించారు. ఆ సలహా నచ్చి, ప్రకాశం 1904లో సాంప్రదాయాలను పక్కనపెట్టి, ఇంగ్లాండు వెళ్ళారు. వెళ్ళే ముందు మహాత్మా గాంధీ లాగానే మద్యం, మాంసం, పొగాకు ముట్టనని తల్లికి మాట ఇచ్చి ఒప్పించారు. దీక్షగా చదివి బారిస్టరు అయ్యారు. ప్రకాశం మద్రాసు హైకోర్టులో ప్రాక్టీసు ప్రారంభించారు. అప్పట్లో మద్రాసులో ప్రసిద్ధి చెందిన బారిష్టరులందరూ ఆంగ్లేయులు లేదా తమిళులు. పేరుపొందిన తెలుగు బారిష్టరులలో ఈయనే ప్రప్రథముడు. ప్రకాశం జాతీయోద్యమం పట్ల ఆకర్షితులయ్యారు. అప్పటికి ఇంకా భారత రాజకీయ రంగంలో గాంధీజీ ప్రవేశించనే లేదు. ప్రకాశం సత్యాగ్రహోద్యమంలో ముమ్మరంగా పాల్గొన్నారు. పలుమార్లు జైలుకు వెళ్లారు. గాంధీజీని సైతం లెక్క చేయని ఆంధ్ర నాయకులలో మొదటి వారు ప్రకాశం. 1908లో ప్రముఖ జాతీయ నాయకుడు బిపిన్ చంద్రపాల్ మద్రాసుకు వచ్చారు. ఆయన సభకు అధ్యక్షత వహించుటకు ప్రముఖులు భయ పడ్డారు. పిడుగులు కురిసినట్లు, వడగండ్ల వానలా చేసిన, బిపిన్ పాల్ గంభీరోపన్యాసం మద్రాసు ప్రజల్లో నూతన చైతన్యం కల్గించింది. ఆనాటి నుండి ప్రకాశం తన జీవితాన్ని దేశసేవకు అంకితం చేశారు. జాతీయ భావాలను ప్రచారం చేయటానికి మద్రాసులో 'స్వరాజ్య' పత్రికను 1921 అక్టోబర్ 29న దినపత్రికగా ప్రారంభించారు. ఖాసా సుబ్బారావు, కోటంరాజు పున్నయ్య, జి.వి. కృపానిధి మున్నగు గొప్ప పాత్రికేయులు 'స్వరాజ్య' లో పని చేశారు."స్వరాజ్య" పన్నేండేళ్ళు నడిచింది. లక్షల్లో అప్పులు చేశారు ప్రకాశం. తన బంగళాలను అమ్మి అప్పులు తీర్చారు. ప్రభుత్వాన్ని నిశితంగా విమర్శించే వారాయన. "గాలితో నైనా పోట్లాడే స్వభావం కలవాడు ప్రకాశం"అన్నారు అయ్యదేవర కాళేశ్వరరావు. 1929లో సైమన్ కమీషన్ మద్రాసుకు వచ్చింది. మద్రాసులో అతనిని బహిష్కరించటం వద్దన్నారు గాంధీజీ. గాంధీగారి ఆదేశం ప్రకాశంగారికి నచ్చలేదు. రాజాజీ తప్పుకున్నారు. ప్రకాశం పంతులు, దుర్గాబాయ్, రంగయ్య నాయుడు, వేలాది ప్రజలతో వూరేగింపు వెళ్తూ 'సైమన్ గోబ్యాక్' అని గర్జించారు. బ్రిటీష్ తొత్తులైన సైనికులు తుపాకులతో కాలుస్తాం అని కేకలు వేశారు. ఒక అజ్ఞాత దేశభక్తుడు తుపాకి గుళ్లకు బలి అయ్యాడన్న వార్త దావానలంలా వ్యాపించింది. ప్రకాశం సింహంలా ముందు కురికారు. చొక్కా గుండీలు విప్పి"రండిరా యిదె కాల్చు కొండిరా"అని గుండె చూపిన వేళ...తుపాకులు తలలు వంచాయి. అంతటితో ప్రకాశం పేరు దేశమంతటా మార్మోగింది. 1937లో కాంగ్రెసు అధికారం లోకి వచ్చినపుడు, రాజాజీ మంత్రి వర్గంలో ఆయన రెవిన్యూ మంత్రిగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. 1945లో జైలు నుండి విడుదలైన తర్వాత రాష్ట్రమంతటా పర్యటించారు. 1946లో మద్రాసు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఎన్నికై, 13 నెలలపాటు ఆ పదవిలో కొనసాగారు. ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టారు. స్వంత పార్టీలోని అంతర్గత రాజకీయాలకు ఆయన ప్రభుత్వం బలయ్యాక, పార్టీ నుండి బయటకు వచ్చి, స్వంతంగా ప్రజాపార్టీని స్థాపించారు. సామాన్య ప్రజల సంక్షేమార్ధమై ప్రకాశం, తన వ్యక్తిగత భద్రతను, జవహర్ లాల్ నెహ్రూ చేసిన హెచ్చరికలనూ, లెక్కచేయకుండా 1948లో నిజాం పాలనలో ఉన్న హైదరాబాదు రాష్ట్రాన్ని సందర్శించారు. నిజాం సహాయ సహకారాలతో సామాన్య ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న రజాకార్ల నాయకుడు ఖాసిం రిజ్వీని కలిసి, రిజ్వీ తన అదృష్టాన్ని చాలా దూరం లాగుతున్నాడని హెచ్చరిక చేశారు. ప్రకాశం ధైర్యానికి మెచ్చుకోలుగా రజాకార్లు ఆయనకు గౌరవ వందనం సమర్పించారు. 1953 అక్టోబర్ 1 న ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినప్పుడు దానికి తొలి ముఖ్యమంత్రిగా ప్రకాశం నియమితులు అయినారు. రాష్ట్రావతరణ మొదటి వార్షికోత్సవ సమయంలో 2000 మంది ఖైదీలకు క్షమాభిక్ష, తిరుపతిలో శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయం స్థాపన, సేద్యపు నీటి ప్రాజెక్టుల నిర్మాణం, విజయవాడ వద్ద కృష్ణా నదిపై బారేజి నిర్మాణం వీటిలో ప్రముఖమైనవి. ప్రకాశం లక్షలార్జించినా, చివరికి ఏమీ దాచుకోలేదు. చరమ దశలో రాష్ట్ర ప్రభుత్వం ప్రకాశంకు నెలకు రు.750/- గౌరవభృతి సొంత వాడకానికి ఒక కారు ఇచ్చింది. దానిలో పెట్రోల్ పోయించు కోలేని దయనీయ స్థితి ఆయనది.

# అసమాన కలం యోధుడు

పెన్నును గన్నుగా మార్చి, అక్షరాలను బుల్లెట్లుగా ప్రయోగించి, నాటి నిరంకుశ నిజాం పాలనకు వ్యతిరేకంగా రాజీలేని రచనలతో నిజాం ప్రభుత్వానికి నిద్దుర పట్టనీయకుండా వణికిం చిన షోయబ్ ఉల్లా ఖాన్ అక్షర వీరుడు. ప్రజల కోసం కలం పట్టి ప్రాణాలను తృణ ప్రాయంగా వదలిన ధీరుడు. పాత్రికేయ వృత్తికే వన్నె తెచ్చిన నిజాయితీ పరుడు. తన రచనలతో తెలంగాణ పాత్రికేయ చరిత్రలో సుస్థిర స్థానం పొందిన కలం యోధుడు. లక్ష్య సాధనలో ప్రాణ త్యాగం చేసిన అమరుడు. నిఖార్సైన వాడి వేడితో కూడిన తన రచనల ద్వారా నిజాం ప్రభుత్వ విధానాలను, రజాకార్ల దుశ్చర్యలను ఎండగట్టిన నిబద్ధత కలిగిన పాత్రికేయుడు. తన స్వేచ్ఛా రచన జీవితానికి చరమగీతం పాడుతుందని తెలిసినా వెనుకంజ వేయని మేరు నగ ధీరుడు. అపూర్వ త్యాగ ధనుడు.షోయబ్ ఉల్లాఖాన్ 1920, అక్టోబరు 17 న ఖమ్మం జిల్లా సుబ్రవేడులో జన్మించాడు. తండ్రి హబీబుల్లా ఖాన్. తల్లి లాయహున్నీసా బేగం. వారి కుటుంబం ఉత్తర ప్రదేశ్ నుంచి నిజాం ప్రాంతానికి వలస వచ్చి ఇక్కడ స్థిరపడింది. షోయబ్ ఉస్మానియా విశ్వ విద్యాలయం నుండి బిఎ, జర్నలిజం డిగ్రీ పూర్తి చేశాడు. బొంబాయిలో ఇంటర్మీడియట్ గ్రేడ్ డ్రాయింగ్ పరీక్ష కూడా ఉత్తీర్ణుడైనాడు. తన కుమారునిలో గాంధీ మహాత్ముని పోలికలున్నాయని భావించి హబీబుల్లాఖాన్... 'షోయబుల్లా గాంధీ' అని ముద్దుగా పిలుచుకునే వాడు. గాంధీ లాగానే షోయబ్ కూడా తాను నమ్మిన మార్గంలో ప్రయాణించడంలో నిబద్ధతను, మొండి తనాన్ని ప్రదర్శించాడు. తెలంగాణ అగ్నిగోళంలా మండుతున్న కాలమది. నిరంకుశ పాలన, దోపిడీ, దౌర్జన్యాలు సాగదంటూ సామా న్యుడు సమరం సాగిస్తున్న సమయమది. అది పత్రికలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతున్న కాలం. ప్రభుత్వానికి వ్యతిరేకంగా వార్తా ప్రచురణ చేయడానికి సాహసించని గడ్డుకాలం. ఉస్మానియా యూనివర్సిటీలో గ్రాడ్యుయేషన్ పూర్తిచేసి, ప్రజాస్వామ్య కాంక్షతో దుర్మార్గ పాలనను ఎదురించే చైతన్యంతో క్యాంపస్ నుండి షోయబుల్లా ఖాన్ బయట కొచ్చాడు. సమ సమాజం కోసం, అణగారిన అమాయక ప్రజల కోసం ఏదో చేయాలన్న తపన బలంగా ఉన్న షోయబ్ జాతీయోద్యమ స్ఫూర్తితో జర్నలిజాన్ని వృత్తిగా ఎంచు కున్నాడు. చిత్తశుద్ధి, అంకిత భావం, నిబద్దత కలిగిన జర్నలిస్ట్ గా జీవితం ప్రారంభించాడు. మొదట షోయబ్ 'తేజ్ 'అనే ఉర్దూ పత్రికలో ఉప సంపాద కుడిగా చేరాడు. నిరంకుశ నిజాం ప్రభుత్వం, ఆయన తాబేదార్లయిన రజాకార్ల దౌర్జన్యాలు, అరాచ కాలను తీవ్ర స్థాయిలో విమర్శిస్తూ వార్తలనే అస్త్రాలను సంధించాడు. ప్రజా సమస్యలపై పాలకులను నిలదీస్తూ ప్రజల్లో చైతన్యం తెచ్చే ప్రయత్నం చేశాడు. చివరకు 'తేజ్' పత్రికను నిషేధించారు. కణకణ మండుతున్న నిప్పుకణికల్లాంటి షోయబుల్లాఖాన్ అక్షరాలకు ప్రచురణ అవకాశం అప్పటికే ముందుముల నర్సింగ రావు నిర్వహణ లోని రయ్యత్ పత్రిక కల్పించింది. ఆయన స్వతంత్ర భావ ప్రకటనలకు ఆ పత్రిక వేదిక అయింది. కొంత కాలానికి నిజాం ప్రభుత్వం 'రయ్యత్' పత్రికను మూసి వేయించింది. నిజాం దౌర్జన్యాన్ని ఎదిరించ డానికి సొంత పత్రిక ఉంటేనే మంచిదను కున్నాడు షోయబుల్లా ఖాన్. మాజీ ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణా రావు సహాయంతో భార్య, తల్లి నగలను అమ్మి ఇమ్రోజ్ ను స్థాపించాడు. 1947 నవంబర్ 17న మొదటి సంచిక వెలువడింది. బూర్గుల రామకృష్ణారావు ఇంట్లో ఇమ్రోజ్ ఆఫీస్ ఉండేది. ఉర్దూలో ఇమ్రోజ్ అంటే ఈ రోజు. పాలక వర్గాల దౌర్జన్యాలను, దోపిడీని చీల్చి చెండాడాడు. 'ఇమ్రోజ్' దిన పత్రిక తొలి సంచిక 1947 నవంబరు 17 వ తేదీన వెలువ డింది. నిజాం సంస్థానాన్ని ఇండియన్ యూనియన్ లో విలీనం చేయాల్సిందేనని ఖరాఖండిగా చెబుతూ సంపాదకీయాలు రాశాడు. విశాల దేశ ప్రయోజనాల దృష్ట్యా విలీనం తప్పనిసరి అని పేర్కొన్నాడు. పదునైన విమర్శనాస్త్రాలు సంధించాడు. ఎక్కడ ఏ మూలన నిజాం ఏలుబడిలో ఆగడాలు చెలరేగుతున్నా, ఎక్కడ ఆర్మీ క్యాంప్స్ ఉన్నా వాటి గురించి నిర్భయంగా రాసేవాడు. హైదరాబాద్ ఇండియాలో విలీనం కావాల్సిందేనని తన రాతలతో స్పష్టం చేసేవాడు. నిజాంకు వ్యతిరేకంగా ఉన్న ముస్లిం విద్యావంతుల అభిప్రాయాలను ప్రచురించే వాడు. నిజాం మొండి తనానికి, రజాకార్ల ఉన్మాదానికి ఎక్కువ బలవుతోంది పేద ముస్లిం కుటుంబాలు, యువకులేనని ఎన్నో సార్లు ఆవేదన చెందాడు. రచనల ద్వారా బహిర్గతం చేశాడు.కమ్యూనిస్టులు, ఆర్యసమాజ్ వారు, విద్యార్థులు, యూత్ లీగ్ ఎవరు పోరాటాలు చేసినా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం వార్తలన్నీ ప్రముఖంగా ప్రచురించాడు. హైదరాబాద్ ఇండియాలో విలీనం కావడమనేది షోయబుల్లా ఖాన్ కల. లక్ష్యం. దాని కోసం ఆత్మార్పణ కైనా సిద్ద పడ్డాడు. నడి రోడ్డు మీద ప్రాణాలను బలి పెట్టాడు. రజాకార్ల నాయకుడు ఖాసీం రజ్వీ 1948 ఆగష్టు 19 సభలో షోయబ్ చేతులు నరికి వేస్తామని బహిరంగం గానే హెచ్చరించాడు. 1948 అగష్టు 21న.. కాచిగూడ లోని రైల్వే స్టేషన్ రోడ్ లో ఇమ్రోజ్ ఆఫీసులో పని పూర్తి చేసుకుని అర్ధ రాత్రి బావమరిది ఇస్మాయిల్ ఖాన్ తో కలిసి ఇంటికి బయలు దేరిన షోయబుల్లాను ఒక్కసారిగా పదిమంది దుండగులు చుట్టుముట్టి ఆయన వార్తలు రాసే కుడి అర చేతిని ముష్కరులు నిర్దాక్షిణ్యంగా నరికి వేశారు. అడ్డుకో బోయిన ఇస్మాయిల్ నూ తీవ్రంగా గాయ పరిచి గానీ వదల్లేదు. నెత్తిటి మడుగులో కొట్టుమిట్టాడిన షోయబుల్లాను ఉస్మానియా ఆసుపత్రికి తరలించగా 1948 ఆగస్టు 22 న తెల్లవారు జామున షోయబ్ తుది శ్వాస విడిచాడు. నిజాం సర్కార్ షోయబ్ అంతిమ యాత్రను నిషేధించింది. అంతిమ యాత్ర పోలీసు బందూకుల మధ్య జరిగింది. గోషామహల్ మాలకుంట శ్మశాన వాటికలో ఆయన ఖననం జరిగింది.

# హరిత హైడ్రోజన్ ఇంధన అన్వేషణ తక్షణావసరం!

సాంప్రదాయ తరిగే శిలాజ ఇంధనాలే అధికంగా వాడిన గత చరిత్ర ప్రపంచానిది. శిలాజ ఇంధనాల వినియోగంతో కార్బన్ ఉద్గారాలు పెరిగి పర్యావరణం ప్రమాదంలో పడుతోంది. మహావిపత్తు విజృంభించడానికి పర్యావరణ వినాశనమే ప్రధాన కారణమని తెలుస్తున్నది. శిలాజ ఇంధన ఉద్గారాల్లో కార్బన్ డై ఆక్సైడ్ లాంటి హరిత గృహ వాయువులతో "భూతాపం" శాపంగా మారనుందని ఐరాస సౌజన్య ఐపిసిసి నివేదిక తెలియజేస్తున్నది. నైట్రోజన్ ఆక్సైడ్‌లతో "ఆమ్లవర్షం", వాయు కాలుష్యంతో "ఫోటో-కెమికల్ స్మాగ్(కాంతి రసాయన పొగ)" లాంటి భయానక దుష్ప్రభావాలను అనుభవిస్తున్నాం. తరిగే శిలాజ ఇంధనాలకు ప్రత్యామ్నాయంగా పర్యావరణ హిత తరగని "సాంప్రదాయేతర ఇంధనా"లైన సౌరశక్తి, పవనశక్తి, అలల శక్తి లాంటి రంగాలను ప్రవేశపడుతున్నాం. వాహన ఇంధనంగా విద్యుత్ యంత్రాలను తీసుకువస్తున్నాం. ద్రవ పెట్రోల్, డిజిల్ లాంటి ఇంధనాలకు బదులు స్వల్ప కాలుష్యం కలిగించగల "సియన్‌జి గ్యాస్" వాహనాలను ప్రోత్సహిస్తున్నాం. పర్యావరణంలో కార్బన్ ఉద్గారాలను తగ్గిస్తూ, 2047 నాటికి భారతదేశం ఇంధన స్వావలంభన స్థాయికి ఎదగాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం 'నేషనల్ హైడ్రోజన్ మిషన్' ఏర్పాటు చేస్తున్నామని మన ప్రధాని సగర్వంగా ప్రకటించడం హర్షదాయకం, ఆహ్వానించదగిన పరిణామం. హైడ్రోజన్‌ను భవిష్యత్తు ఇంధనంగా చూస్తున్నాం. హైడ్రోజన్ ఇంధనం మండితే సురక్షిత నీటి అణువులు విడుదల అవుతాయేగాని, ప్రమాదకర కార్బన్ డై ఆక్సైడ్ విడుదల కాకపోవడం ఆహ్వానించదగ్గ పరిణామంగా చెప్పవచ్చు. హైడ్రోజన్ ఒక కిలోతో జనించే శక్తిని 2.8 కిలోల గ్యాసోలిన్ ఉత్పత్తి చేస్తుంది. తయారీ పద్ధతిని బట్టి హైడ్రోజన్ అణువుల్ని బ్లాక్, గ్రీన్, బ్లూ, బ్రౌన్, పింక్, గ్రే, యెల్లో, వైట్ లాంటి రకాలుగా వర్గీకరిస్తారు. హైడ్రోజన్ తయారీలో సాలీన 830 మెట్రిక్ టన్నుల కార్బన్ డై ఆక్సైడ్ విడుదల అవుతుందని, ఇది యుకె / ఇండొనేషియ విడుదల చేసే కార్బన్ ఉద్గారానికి సమానమని గమనించాలి. ఆంధ్రసైట్ అనబడే బ్లాక్ కోల్ లేదా లిగ్నైట్ నుండి తయారు చేయబడిన బ్లాక్, బ్రౌన్ హైడ్రోజన్ ఇంధనంతో పర్యావరణంలోకి అధిక కార్బన్ డై ఆక్సైడ్, కార్బన్ మోనాక్సైడ్, మీథేన్, ఈథేన్ లాంటి కాలుష్యాలు వెలువడుతాయి. నాచురల్ గ్యాస్ నుంచి తయారు చేయబడిన గ్రే హైడ్రోజన్ ఇంధనం కొంత సురక్షితమని తెలుస్తున్నది. సురక్షిత పర్యావరణ హిత హరిత హైడ్రోజన్‌ను ప్రారిశ్రామిక పరిమాణంలో ఉత్పత్తి చేయడానికి సులభ మార్గాలను అన్వేషించుట జరుగుతోంది. నీటిని విద్యుద్విశ్లేషణంలో (విద్యుచ్ఛక్తి వినియోగం) సురక్షిత హరిత హైడ్రోజన్‌తో పాటు ఆక్సిజన్ ఏర్పడుతుంది.

# జనవరి నుంచి రేషన్ షాపుల్లో సన్న బియ్యం

పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.
రాష్ట్ర స్థాయి విజిలెన్స్ కమిటీ సమావేశం..
తెలంగాణ అంతటా రేషన్ దుకాణాలలో సబ్సిడీ ధరలకు గోధుమలు
పీడీఎస్ బియ్యం అక్రమ మళ్లింపుపై రేషన్ డీలర్లకు ఉత్తమ్ హెచ్చరిక

**హైదరాబాద్, ఆగస్టు 22:** తెలంగాణ వ్యాప్తంగా రేషన్ కార్డుదారులందరికీ జనవరి నుంచి సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు పౌర సరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రకటించారు. తెలంగాణ సచివాలయంలో జరిగిన రాష్ట్ర స్థాయి విజిలెన్స్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ ఎన్నికల వాగ్దానంలో ఈ పథకం అత్యంత కీలకమని ఉద్ఘాటించారు. ఈ సమావేశంలో పౌర సరఫరాల శాఖకు సంబంధించిన అంశాలపై ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్షించారు. నాణ్యమైన బియ్యాన్ని వినియోగదారులకు అందించడం ప్రాధాన్యతను వివరించారు. అవసరమైన చోట సబ్సిడీ ధరలకు గోధుమలను సరఫరా చేయాలని కూడా అధికారులను ఆదేశించారు. ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) బియ్యం పక్కదారి పట్టకుండా రేషన్ డీలర్లకు హెచ్చరించారు రేషన్ డీలర్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించి వారికి ప్రోత్సాహకాలు అందజేస్తుందని హామీ ఇచ్చారు. అయితే పీడీఎస్ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తే సహించేది లేదని, డీలర్‌షిప్‌ను రద్దు చేయడమే కాకుండా జరిమానా కూడా విధిస్తామని అని ఆయన హెచ్చరించారు. పీడీఎస్ బియ్యం అక్రమ వ్యాపారం జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశానికి హాజరైన రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం కింద సరఫరా అవుతున్న బియ్యం నాణ్యత లోపించాయని, సరిపడా బియ్యం అందడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందిస్తూ ఈ సమస్యలను పరిష్కరించి పాఠశాలలు, హాస్టళ్లకు సరఫరా చేస్తున్న బియ్యం నాణ్యతలో గణనీయమైన మెరుగుదల ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. కాబట్టి రెసిడెన్షియల్ పాఠశాలలు, హాస్టళ్లు, అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేస్తున్న బియ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి బలవర్ధకమైన బియ్యం నాణ్యతపై ఆందోళన వ్యక్తం చేశారు, మరియు లబ్ధిదారులకు నిర్ణీత పరిమాణం మరియు ఉత్తమ నాణ్యత అందేలా తనిఖీలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో అంత్యోదయ కార్డుల సంఖ్యను పెంచే అవకాశాలను పరిశీలించాలని మంత్రి అధికారులను కోరారు. మహాలక్ష్మి పథకానికి సంబంధించి రూ.500కే గ్యాస్ సిలిండర్లు అందజేసేందుకు పౌర సరఫరాల శాఖకు విస్తృత ప్రచారం కల్పించాలని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. లబ్ధిదారులందరికీ మెసేజ్‌లు పంపి బెలూన్లు, ఇతర ప్రచార సామాగ్రిని వినియోగించి ప్రజలకు తెలియజేయాలని సూచించారు. చివరగా చౌక ధరల దుకాణాల్లో 1,629 ఖాళీలు ఉన్నాయని మంత్రి ఆరా తీశారు మరియు ఈ స్థానాలను వెంటనే భర్తీ చేయాలని అధికారులను కోరారు. వివిధ సమస్యలపై 10 రోజుల్లో సమగ్ర నివేదిక అందజేస్తామని పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ మంత్రికి హామీ ఇచ్చారు.

## రుణమాఫీ పేరుతో రేవంత్ రెడ్డి సర్కార్ మోసం చేశారని

# ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా





పూటకో మాటతో మభ్యపెడుతున్న పాలకులు
చెప్పేది కొండంత చేసింది గోరంత మాత్రమే
బీఆర్ఎస్ నేతలను దూషించడమే సీఎం ఏజెండా
వందశాతం రుణమాఫీ చేసి చిత్తశుద్ధిని చాటుకోవాలే
రాష్ట్రంలో 40 శాతం మంది రైతన్నలకు కూడా అందని రుణమాఫీ
ముఖ్యమంత్రి రుణమాఫీ పూర్తయిందని మాటలు చెప్తుంటే.. మంత్రులు మనిషికో మాట చెబుతూ రైతన్నలను అయోమయానికి గురి చేస్తున్నారు
అనేక ఆంక్షలు పెట్టి రైతన్నలను మోసం చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలి
వెంటనే అందరికీ వ్యవసాయ రుణమాఫీ చేస్తామని ప్రకటన చేయాలి.. అప్పటిదాకా ప్రభుత్వం పైన పోరాటం ఆగదు
నియోజకవర్గంలో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలి
నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

**దేవరకొండ, ఆగస్టు 22 శాసనసభ న్యూస్ ప్రతినిధి:** రైతులకు వందశాతం రుణమాఫీ చేస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సర్కార్ రైతులను, ప్రజలను మోసం చేసిందని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.రైతులకు ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలనే డిమాండ్‌తో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు గురువారం దేవరకొండ ఆర్డీవో కార్యాలయం వద్ద




బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... వందశాతం రుణమాఫీ చేస్తామని ప్రకటించిన రేవంత్ సర్కార్ ఇప్పటి వరకు కేవలం పావలా వంతుకూడా మాఫీ చేయలేదన్నారు. ఒకవైపు రుణమాఫీ చేయకపోగా రైతుబంధు ఊసే ఎత్తడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రూ.49వేల500 కోట్ల రుణాలు ఉంటే, కాంగ్రెస్ ప్రభుత్వం రూ.40వేల కోట్ల రుణమాఫీకి అంచనా వేసిందని, క్యాబినెట్‌లో రూ.31వేల కోట్ల రుణమాఫీ అని చెప్పి బడ్జెట్‌లో రూ.26వేల కోట్లు కేటాయించారని అన్నారు. అయితే ఇప్పటి వరకు రూ.17 వేల933కోట్లు విడుదల చేసినట్లు చెప్తున్న ప్రభుత్వం రైతుల ఖాతాల్లో మాత్రం రూ.7వేల500కోట్లు మాత్రమే వేసిందన్నారు. అంతేకాకుండా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ రూ.31వేల కోట్ల రుణమాఫీ చేసినట్లు చెప్పి సాయంత్రం బ్యాంకర్స్ మీటింగ్‌లో మాత్రం రూ.7వేల500కోట్లు అని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు.ఇలా పూటకో మాట చెప్తూ రైతులను మోసం చేస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. రుణమాఫీని తప్పుతోవ పట్టించాలనే ఆలోచనతో మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్‌ను అసభ్యపదజాలంలో దూషిస్తున్నారని, బీఆర్ఎస్ నేతలను దూషించడమే సీఎం రేవంత్‌రెడ్డి ఎజెండా అని ఆయన విమర్శించారు. అంతేకాకుండా రుణమాఫీ చేశాం మాజీ మంత్రి హరీష్‌రావు రాజీనామా చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతుంటే మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు మాత్రం రుణమాఫీ చేస్తున్నం రైతులు ఆందోళణ చెందవద్దని చెప్తున్నాడని, ఇందులో ఎవరి మాట నమ్మాలని ఆయన ప్రశ్నించారు.అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలని, రైతులను రుణమాఫీ పేరుతో మోసం చేసినందుకు క్షమాపణలు చెప్పాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.నియోజకవర్గంలో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలి అని ఆయన డిమాండ్ చేశారు.అనంతరం పలు సమస్యలతో కూడిన వినతిపత్రం ఆర్డీఓ కు అందజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్, పిఎసిఎస్ చైర్మన్లు పల్లా ప్రవీణ్ రెడ్డి,మాధవరం శ్రీనివాస్ రావు,మండల అధ్యక్షులు వెల్లుగురి వల్లపు రెడ్డి,రాజినేని వెంకటేశ్వర రావు,రమావత్ దస్రు,ముక్కమల్ల బాల్లయ్య, గాజుల ఆంజనేయులు,మాధవరం జనార్దన్ రావు,మునగాల అంజి రెడ్డి,అరేకంటి రాములు,బొడ్డుపల్లి కృష్ణ,రమావత్ తూలిసిరామ్,గెలమోని శ్రీను,రమావత్ రమేష్,వాడిత్య బాలు,తదితరులు ఉన్నారు.

# ఈనెల 24 న కృష్ణవేణి నదిహారతిని కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**గోడపత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే బాలు నాయక్**

**దేవరకొండ, ఆగస్టు 22 శాసనసభ న్యూస్ ప్రతినిధి:** దేవరకొండ నియోజకవర్గ పరిధిలోని కృష్ణానది పరివాహక ప్రాంతమైన నేరేడు గొమ్ము మండల పరిధిలోని పెద్దమునిగల్ గ్రామంలో ఈనెల 24 శనివారం రోజున నిర్వహించే శ్రీశ్రీశ్రీ గంగా సమేత శ్రీ కేదారేశ్వర స్వామి దేవాలయం కృష్ణానదిహారతి వాల్ పోస్టర్ ను గురువారం దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం నాడు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ విడుదల చేశారు. అన్నదాతలకు ఆరాధ్య దైవమైన దేవాలయం నాగార్జునసాగర్ నిండుకుండలా ఇటీవల కురిసిన వర్షాలకు తొనికి సలాడుతుంది. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామ గ్రామానికి నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుండే త్రాగునీటిని అందించడం జరుగుతుందన్నారు. అందుకే ఈ ప్రాజెక్టు మనకు దేవాలయంతో సమానమని అందుకోసం అమ్మవారి దైవ సన్నిధిలో సముద్రునికి నది హారతి ఇచ్చేందుకు అన్ని విధాలుగా సంసిద్ధం చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు హాజరుకావాలని దేవరకొండ నియోజకవర్గం పరిధిలోని పలు గ్రామాల ప్రజలకు తెలియపరిచేందుకు గోడపత్రిక పోస్టర్ విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ నది హారతి కార్యక్రమానికి పలు మండలాల రైతులు నియోజకవర్గంలోని వివిధ మండలాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, వివిధ సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, మహిళలు శ్రేణులు, వివిధ మండలాల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వేలాదిగా హాజరై



విజయవంతం చేయాలన్నారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పెద్దమనగల్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యుగేందర్ రెడ్డి, చింతపల్లి మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, దేవరకొండ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల వెంకటయ్య, సీనియర్ నాయకులు నాయిని మాధవరెడ్డి, పీసీసీ కమిటీ సభ్యులు జాల నరసింహారెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చినుకు పడితే చిత్తడి చిత్తడే

**మండలంలోని పలు గ్రామాల రహదారులు ఇదే పరిస్థితి**



**చింతపల్లి, అగస్ట్ 22 శాసనసభ న్యూస్ ప్రతినిధి:** చింతపల్లి మండలంలోని పలు గ్రామాలలో రెండు రోజులు నుంచి కురుస్తున్న వర్షాలకు రహదారులు పూర్తిగా బురదమయంగా మారుతున్నాయి. ప్రధానంగా గోడకొండ్ల,వెంకటేశ్వర నగర్, అంగడి కుర్మపల్లి, ఎం. మల్లేపల్లి, సాయిరెడ్డిగూడెం, వింజమూరు, నసర్లపల్లి, గడియగౌరారం, హరిజనాపురం, రాయినిగూడెం, వర్కాల, మల్లారెడ్డిపల్లి తదితర గ్రామాలలో సిసి రహదారులు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయలేదు. కురుస్తున్న వర్షాలకు రహదారులు చిత్తడి మయంగా మారాయి. దీంతో వాహనదారులు పాదాచారులు రహదారి గుండా నిత్యం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రి వేళల్లో ప్రమాదవశాత్తు వాహనదారులు గాయాలకు గురవుతున్నారు. ఈ విషయంపై సంబంధిత శాఖ అధికారులకు పలుసార్లు తెలియజేసిన ఎలాంటి ఫలితం లేకపోయిందని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రత్యేక అధికారుల పాలన సరిగ్గా లేదంటున్న ప్రజలు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని ప్రభుత్వనిధులతో గ్రామాలలో సిసి రహదారులు నిర్మించి సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

## ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (ఐఎల్ పిఏ) ఆధ్వర్యంలో ఓబీసీ న్యాయవాదుల సమావేశం




**జగిత్యాల శాసనసభ న్యూస్ ప్రతినిధి ఆగష్టు 22** జవహర్లాల్ నెహ్రూ ఫైన్ ఆర్ట్స్ కాలేజ్ ఆడిటోరియం,మాసబ్ ట్యాంక్ హైదరాబాద్ నందు ఈ నెల 25 వ తేదిన తెలంగాణ రాష్ట్ర స్థాయి బీసీ న్యాయవాదుల సదస్సును విజయవంతం చేయడానికి గాను తెలంగాణ స్టేట్ ఐఎల్ పిఏ అధ్యక్షులు పొన్నం దేవరాజు గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు దయ్య రాజారా%శీ%, ఐఎల్ పిఏ జగిత్యాల జిల్లా అధ్యక్షులు మగ్గిడి నర్సయ్య, ఐ ఎల్ పి ఏ జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షులు ఎండి పసియుద్దిన్, ఐఎల్ పిఏ జగిత్యాల జిల్లా జనరల్ సెక్రెటరీ కుంచాల రామకృష్ణ ఆధ్వర్యంలో జగిత్యాలలో కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగిత్యాల జిల్లా నుండి పెద్ద ఎత్తున బీసీ న్యాయవాదులు అందరూ తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర ఐఎల్ పిఏ నాయకులు డాంగే, లక్ష్మి, సుమలత, ఆంజనేయులు, నరహరి, కోరుట్ల బార్‌అసోసియేషన్ అధ్యక్షులు తన్నీరు శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు తోట ఆంజనేయులు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో అన్నప్రాసన




**చింతపల్లి, ఆగస్టు22 శాసనసభ న్యూస్ ప్రతినిధి:** చింతపల్లిమండలంలోని వెంకటేశ్వర నగర్ (మాల్) రెండవ అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ నేతృత్వంలో చిన్నారులకు బుధవారం అన్నప్రాసన చేశారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ సుగుణ మాట్లాడుతూ.... అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు విద్యతోపాటు ఆట పాటలతో లాలించి క్రమశిక్షణ కలిగి ఉండేందుకు టీచర్లు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ బాదేపల్లి స్వప్న, హెల్పర్ మునుకుంట్ల బక్కమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి విద్యార్థిని, విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు



**జగిత్యాల శాసనసభ న్యూస్ ప్రతినిధి ఆగష్టు 22** ఉమ్మడి కరీంనగర్ జిల్లా రెడ్డి సంఘము (ఆర్ బివిఆర్ సొసైటీ) ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిదీ లోని ప్రతిభ గల రెడ్డి విద్యార్థిని, విద్యార్థులకు ప్రతి యేట ప్రతిభ పురస్కారాలను అందజేస్తారు. ఈ సంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ ఎంపీసీ విభాగములో 982 మార్కులతో ఉత్తమ ప్రతిభని కనబరచిన జగిత్యాల జిల్లా రాయికల్ మండలం భూపతీపుర్ గ్రామానికి చెందిన సోమ శ్రీలాస్య కు ప్రతిభ పురస్కారాలలో భాగంగా ప్రశంస పత్రము, 10 వేల నగదుని అందజేశారు.

# వైభవంగా కొనసాగుతున్న శ్రీ కట్ట మైసమ్మ విగ్రహ ప్రతిష్టాపనోత్సవాలు







**ఆలయ కమిటీ చైర్మన్ మొక్తాల బాలమణి వెంకటయ్య ఆధ్వర్యంలో రెండవ రోజు ఘనంగా పూజలు**

**పూజలలో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి కండే హరిప్రసాద్, పాపిశెట్టి రాము, ఎస్ఐ వెంకటేష్**

**ఆమనగల్లు, ఆగస్టు 22 శాసనసభ న్యూస్ కల్వకుర్తి ప్రతినిధి:** మూడు రోజులపాటు శ్రీ శ్రీ శ్రీ కట్ట మైసమ్మ అమ్మవారి ఉత్సవాలలో భాగంగా రెండవ రోజు అమ్మవారి ఆలయంలో శ్రీ సద్గురు శంకరి అగోరిమాత మహాగాయత్రి ఉపాసకులు నారాయణ పత్రంగిరాదేవి వ్యవస్థాపకులు పెద్దరికట్ల, వేద పండితులు బాలబ్రహ్మాచార్యులు, బసవేశ్వర శాస్త్రి, నాగరాజు శర్మలచే ఉదయం7:30 నిమిషములకు గణపతి యజ్ఞం,9 గంటలకు నవగ్రహాల పూజ 12 గంటలకి అమ్మవారికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఒంటిగంటకు అమ్మవారి విగ్రహాన్ని జలవాసం చేశారు. ఆ తర్వాత 1:30 నిమిషములకు అన్నదానం కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో మొక్తాల వెంకటయ్య, తల్లోజు వెంకటయ్య, ఎస్ఐ వెంకటేష్, మాజీ జేపీటీసీ కండే హరిప్రసాద్, పాపిశెట్టి రాము, మొక్తాల అంజయ్య, తట్టేపల్లి వెంకటయ్య, ఎర్రవోలు రాజు, ఎర్రవోలు శ్రీను కెకె, ఎర్రవోలు మహేష్, గొడుగు శ్రీశైలం, గంజి వెంకటయ్య, మొక్తాల చిన్నా వెంకటయ్య, బోల్లు రమేష్, ఎం. మహేష్, మద్దురి శ్రీశైలం, మద్దురి నరేష్, ఊరటి వెంకటయ్య, మొక్తాల సాయి తదితరులున్నారు.



# ప్రభుత్వం వెంటనే 2 లక్షల రుణమాఫీని సంపూర్ణంగా అమలు చేయాలి





**ఇబ్రహీంపట్నం చౌరస్తాలో కదం తొక్కిన రైతులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు**

**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 22 శాసనసభ న్యూస్ ప్రతినిధి:** తెలంగాణ రైతాంగానికి 2లక్షల రుణ మాఫీ చేస్తామని సగం మంది రైతులకు కూడా రుణమాఫీ చేయలేని అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద రైతుల పక్షాన ధర్నా, రాస్తారోకో కార్యక్రమం నిర్వహించిన భారత రాష్ట్ర సమితి పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఆంక్షలు లేకుండా రెండు లక్షల రుణమాఫీ చేయాలనే డిమాండ్తో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తాలో గురువారం ధర్నా నిర్వహించడం జరిగిందన్నారు వందశాతం రుణమాఫీ చేస్తానని ప్రకటించిన రేవంత్ సర్కార్ ఇప్పటివరకు కేవలం పావులవంతు కూడా మాఫీ చేయలేదన్నారు. ఒకవైపు రుణమాఫీ చేయకపోగా రైతుబంధు ఊసే ఎత్తడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 49,500 కోట్ల రుణాలు ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం నలభై వేల కోట్ల రుణమాఫీకి అంచనా వేసిందని ,క్యాబినెట్లో 31 వేల కోట్ల రుణమాఫీ అని చెప్పి బడ్జెట్లో 26 వేల కోట్లు కేటాయించారని అన్నారు. అయితే ఇప్పటివరకు 17 వేల933 కోట్లు విడుదల చేసినట్లు చెబుతున్న ప్రభుత్వం రైతులకు ఖాతాలో మాత్రం 7 వేల500 కోట్లు మాత్రమే జమ చేసిందన్నారు. అంతే కాకుండా డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క 31 వేల కోట్లు రుణమాఫీ చేసినట్లు చెప్పి సాయంత్రం బ్యాంకర్స్ మీటింగ్లో మాత్రం 7 వేల500 కోట్లు అని చెప్పడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. ఇలా పూటకో మాట చెబుతూ రైతులను మోసం చేస్తున్నారని ఆయన ఆరోపించారు ఇప్పటికైనా రైతులను మోసం చేయకుండా సంపూర్ణంగా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యువనేత శ్రీ మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి(బంటి), జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, ఇబ్రహీంపట్నం మాజీ మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు పి కృ పేష్, మండల పార్టీ అధ్యక్షులు బుగ్గ రాములు, భాస్కర్ రెడ్డి పెద్ద ఎత్తున రైతులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బండాలేమూర్ పోర్లగడ్డ తండ బి టీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి






**మంచాల, ఆగస్టు 22 శాసనసభ న్యూస్ ప్రతినిధి:** బండలేమూరు పొర్లగడ్డ తండ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని బండ లేమూర్ గ్రామస్థులు కోరారు. గతంలో చేయగ మిగిలిపోయిన సీసీ రోడ్డు పనిని వెంటనే పూర్తి చేయాలని కోరారు. బండలేమూరు పొర్లగడ్డ తండ రోడ్డు రంగారెడ్డి, యాదార్ధి భువనగిరి రెండు జిల్లాలో ని ఇబ్రహింపట్నం, మంచాల, నారాయణపురం,గట్టుప్పల్ ,చౌటుప్పల్,మర్రిగుడ మండలాల్లోని అనేక గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యమార్గంగా ఉంది అని చెప్పారు. ఈ రోడ్డు వెంట అర్ టీ సి బస్సులు కూడా నడుస్తుండడంతో ప్రజలకు రవాణా సౌకర్యంగా ఉంది అన్నారు. ఈ రోడ్డు మట్టి రోడ్డు కావడంతో ఇటీవల కురిసిన వర్షాలకు ఓర్రెలు గుంతలుపడి వాహనాలు నడవలేక పోతున్నాయి. ఈ కారణంగా ఆర్టీసీ బస్సును నిలిపివేస్తామని ఆర్టీసీ అధికారులు చెప్పడంతో మాజీ సర్పంచ్ పోచమోని కృష్ణ, మాజీ ఎంపిటిసి వట్టి వెంకటేష్, మాజీ వార్డు సభ్యులు జాపాల దర్శన్ అధ్వర్యంలో తాత్కాలికంగా రోడ్డుపై మట్టి పోయించి వాహనాలకు ఇబ్బంది ఏర్పడకుండా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రోడ్డును బిటి రోడ్డుగా నిర్మించాలని పలు మార్లు ప్రభుత్వాన్ని కోరడం జరిగిందని చెప్పారు. ఇప్పటికైనా ప్రభుత్వం నిధులు మంజూరు చేసి రోడ్డును నిర్మించాలని డిమాండ్ చేశారు.రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం అసెంబ్లీ నియోజక వర్గం పరిధిలో కేవలం 6 కిలో మీటర్లు మాత్రమే ఉందని అన్నారు. దీనిని నిర్మిస్తే యదార్ధి భోవనగిరి జిల్లా పరిధిలోని బిటి రోడ్డుకు కలుస్తుంది అని చెప్పారు. వెంటనే ఈ ప్రాంత ఎంపీ, ఎమ్మెల్యే లు స్పందించి ఇట్టి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వీరయ్య,మాజీ వార్డు సభ్యులు జాపాల శంకరయ్య, గ్రామస్థులు ముడిగే వెంకటయ్య, వల్లపు రంగయ్య, మల్లం జంగయ్య, జాపర్ గుడం సతయ్య, గడ్డం లింగం,జరుపుల కిషన్ నాయక్, వట్టి పరమేష్, పార్వతి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## సాయి సన్నిధిలో లక్షగాజుల పూజ మహోత్సవ కార్యక్రమం

**నేడు జరిగే లక్షగాజుల పూజ మహోత్సవం విజయవంతం చేయండి**

**ఆలయ కమిటీ చైర్మన్ మంచి కంటి ధనుంజయ**



**చింతపల్లి, ఆగస్టు 22 శాసనసభ న్యూస్ ప్రతినిధి:** కోరిన కోరికలు తీర్చే దైవంగా భావిస్తూ చింతపల్లి మండల పరిధిలోని సాయిసన్నిధిలో శుక్రవారం ఉదయం 9 గంటలకు సాయి సన్నిధిలో కొలువై ఉన్న సరస్వతి అమ్మవారికి మహాలక్ష్మి, మహాకాళి, అమ్మ వాళ్లకు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించడంతోపాటు లక్ష గాజుల పూజా మహోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ మంచి కంటి ధనంజయ పేర్కొన్నారు. లోక కళ్యాణార్థమై పరమ పవిత్రమైన శ్రావణమాసంలో మహిళలచే చాముండేశ్వరి గురుదత్తపీఠం నిర్వాహకులు బ్రహ్మశ్రీ కొడ కొండ్ల శ్రీరామచరన్ శర్మ గురూజీ, శ్రీ శివ కిరణ్ ఆధ్వర్యంలో లక్షగాజుల పూజా మహోత్సవ కార్యక్రమం నిర్వహించబడుతుందని ఆయన వివరించారు. వేద పండితులచే మహాలక్ష్మి, మహాకాళి, మహా సరస్వతి అమ్మవార్లకు, విశేషఅభిషేకాలు,లలితా సహస్ర నామ పారాయణాలు 1000 తామర పూలచే లక్ష్మీదేవి అమ్మవారికి కల్వ పుష్పార్చన కార్యక్రమం అత్యంత వైభోవో పేతంగా నిర్వహించనున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ మహోత్సవ కార్యక్రమానికి వేలాది మంది భక్తులు హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మంచి కంటి ధనంజయ, కోశాధికారి ఊరే కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి కోమిరిశెట్టి వెంకటయ్య, తడకమళ్ళ శ్రీనివాస్, కుంభం పుల్లారెడ్డి, వేద పండితులు, ఆలయ పూజారులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కురంపల్లిలో నేటి నుండి మండల స్థాయి ఆటల పోటీలు

**కురంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పద్మాచారి.**



**చింతపల్లి, ఆగస్టు 22 శాసనసభ న్యూస్ ప్రతినిధి:** ఈనెల 23, 24 వరకు చింతపల్లి మండల పరిధిలోని కురంపల్లి జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో అండర్ 14, అండర్ 17 విభాగంలో మండల స్థాయి ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మాచారి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారని. ఎస్ జి ఎఫ్ మండల సాయి పోటీలను రెండు రోజులు నిర్వహించేందుకు కురంపల్లి జెడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. చింతపల్లి మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరూ క్రీడల్లో పాల్గొని తమ ప్రతిభను కనబరుచుకోవాలన్నారు. ఇక్కడ నిర్వహించిన క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు డివిజన్ స్థాయి క్రీడలకు ఎంపిక చేస్తామని ఆయన పేర్కొన్నారు.మండలంలోని ఆయా పాఠశాల నుండి విద్యార్థులను క్రీడా పోటీల్లో పాల్గొనేందుకు సంసిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ కానీ రైతులు గ్రీవెన్స్ లో నమోదు చేసుకోవాలి



**జగిత్యాల శాసనసభ న్యూస్ ప్రతినిధి ఆగష్టు 22** రుణమాఫీ కానీ రైతులు ఆందోళన చెందకుండా గ్రీవెన్స్ లో నమోదు చేసుకోవాలని గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ, కాంగ్రెస్ సీనియర్ నేత జీవన్ రెడ్డి సూచించారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ రుణమాఫీ జరగని రైతులు ఆందోళన చెందడం సహజమని.. అయితే ఆధార్ మిస్ మ్యాచ్ లాంటి సాంకేతిక సమస్యలు సరి చేయగానే మాఫీ జరుగుతుందన్నారు. రేషన్ కార్డు కేవలం వివరాల కోసమే అని ప్రామాణికం కాదని రేషన్ కార్డు లేకున్నా అర్హులైన రైతులకు రుణమాఫీ జరుగుతుందని హామీ ఇచ్చారు. మరోవైపు రెండు లక్షల పైన రుణం తీసుకున్న రైతులకు కూడా మాఫీ జరుగుతుందని అయితే పైచిలుకు మొత్తాన్ని ముందుగా చెల్లించాలని సూచించారు. ఇప్పటికే 90% పైగా రైతులకు రుణమాఫీ జరిగిందని జిల్లాలో మొత్తం 69,673 మంది రైతులకు రూ.532 కోట్లు రుణ మాఫీ అమలు కాగా 3,500 మంది రైతులకు జరగాల్సి ఉందన్నారు. గత ప్రభుత్వం నాలుగు విడతల్లో లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తే కాంగ్రెస్ సర్కార్ ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిందని తెలిపారు. విపక్షాలు విమర్శలు మాని రైతులను గైడ్ చేయాలని హితవు పలికారు. ఇక బీజేపీ ఇప్పటివరకు ఎలాంటి రుణ మాఫీ చేయలేదని కేవలం అంబానీ అదాని కి ఏం చేయాలో అని మాత్రమే చూస్తారని చురకలు అంటించారు.

## గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



**చింతపల్లి, ఆగస్టు 22 శాసనసభ న్యూస్ ప్రతినిధి:** చింతపల్లి మండలం పోలేపల్లి రాంనగర్ గ్రామ శివారులోని హైవే రోడ్డు వెంట బస్సు షెల్టర్ లో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహన్ని గురువారం పోలీసులు కనుగొన్నారు. వ్యక్తి వయస్సు సుమారు 65 నుంచి 70 సంవత్సరాలు ఉండవచ్చని గత 10 రోజుల నుండి బిక్షాటన చేస్తూ, బస్సు షెల్టర్ లో నిద్రపోతూ,గత రెండు రోజుల క్రితం అనాఆరోగ్యంతో మరణించి ఉండవచ్చని ప్రాథమిక అంచనాకు వచ్చారు. ఈ సంఘటనపై పోలేపల్లి రాంనగర్ గ్రామపంచాయతీ కార్యదర్శి గుర్రం ప్రదీప్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు చింతపల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగిందని,మరణించిన వ్యక్తి గురించి ఏమైనా వివరాలు తెలిసినవారు చింతపల్లి పోలీసు వారిని సంప్రదించాల్సిందిగా సబ్ ఇన్స్పెక్టర్ బి.యాదయ్య తెలిపారు. సంప్రదించవలసిన నెంబర్లు చింతపల్లి ఎస్ఐ బి. యాదయ్య సెల్ :8712670230. నాంపల్లి సీఐ ఏ. నవీన్ కుమార్ 8712670156.

# రుణమాఫీపై గులాబీ కార్యాచరణ

**హైదరాబాద్ :** రుణమాఫీ పైన తదుపరి కార్యాచరణ త్వరలో ప్రకటిస్తామని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రుణమాఫీ పూర్తయ్యేదాకా కాంగ్రెస్ పార్టీ పైన పోరాటం చేస్తామని.. గ్రామస్థాయిలో కూడా రుణమాఫీపై పోరాట కార్యక్రమాలను చేపడతామని అన్నారు. తెలంగాణ ఉద్యమ కాలంలో చేసిన అన్ని రకాల నిరసనలు మళ్లీ చేస్తామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ రుణమాఫీ చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు పోతుందనుకోవడం లేదని కేటీఆర్ అన్నారు. ముందు నుయ్యి, వెనక గొయ్యి అన్నట్లుగా ఆ పార్టీ పరిస్థితి తయారైందని అన్నారు. విలేకరులతో కేటీఆర్ చిట్ చాట్ చేశారు."ఆరు గ్యారంటీల అమలు పైన కూడా బీఆర్ఎస్ పోరాటాన్ని కొనసాగిస్తుంది. రుణమాఫీకి సంబంధించి ప్రభుత్వం నుంచి స్పష్టమైన ప్రకటన వచ్చేదాకా పోరాటం కొనసాగిస్తాం. కాంగ్రెస్ ప్రభుత్వము రుణమాఫీ పేరు చెప్పి రైతులను మోసం చేస్తోంది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పింది నిజం. రైతుల ఖాతాలకు రూ. 7500 కోట్లు మాత్రమే చేరినయ్. అమలు అమలు చేయలేని చేతగానితనంతో సీఎం రేవంత్ రెడ్డి అడ్డగోలుగా మాట్లాడుతుంటే మంత్రులు ఇరుక్కపోతున్నారు. రుణమాఫీ పేరుతో ఎన్నో మీటింగ్ లు పెట్టి ఇన్ని నెలల తమాషా తర్వాత రైతుబంధు రెండు విడతల్లో రూ. 7500 కోట్లు మాత్రమే ఇచ్చారు. రాష్ట్రం అప్పుల పైన రేవంత్ రెడ్డి సర్కార్ అసత్యాలు, దుష్ప్రచారాలు చేస్తోంది. జీతభత్యాలు లాంటి కచ్చితమైన ఖర్చులు పోను రాష్ట్రం రెవెన్యూ సర్ ప్లేస్ స్టేట్ గా ఉంది. 2014 లో 300 కోట్లు రెవెన్యూ సర్ ప్లేస్ ఉంటే 2023 లో రూ. 5900 కోట్లు సర్ ప్లేస్ గా వారికి ఇచ్చాం. తమ చేతగాని తనాన్ని కప్పిపుచ్చుకోవటం కోసం సీఎం, మంత్రులు అప్పులపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. కేవలం ప్రజా అంశాల నుంచి దృష్టి మరలించేందుకే సీఎం రేవంత్ రెడ్డి బజారు భాష



మాట్లాడుతున్నాడు. రైతు రుణమాఫీ పైన అబద్దాలు చెప్పినందుకు ముఖ్యమంత్రి ప్రజలకు క్షమాపణ చెప్పాలి. ఆగస్టు 15లోగా ఎలాగు రుణమాఫీ చేయలేదు. కనీసం ఎప్పటిలోగా చేస్తారో అద్దైనా ముఖ్యమంత్రి చెప్పాలి. రైతు భరోసాను ఎప్పటిలోగా రైతుల ఖాతాలో వేస్తారో కూడా చెప్పాలి. రాహుల్ గాంధీకి రేవంత్ రెడ్డికి మధ్య చాలా విభేదాలు ఉన్నాయి. రాహుల్ గాంధీకి రేవంత్ రెడ్డికి ప్రధానితో పాటు అనేక అంశాలపై విభిన్న అభిప్రాయాలు ఉన్నాయి. అదానీ సంస్థల అక్రమాలపైన హిండెన్ బర్గ్ ఇచ్చిన నివేదికపై సుప్రీంకోర్టు జడ్జితో విచారణ చేయించాలని మేము ముందు నుంచి డిమాండ్ చేస్తున్నాం. 10 సంవత్సరాల పాటు మా మెడ మీద కత్తిపెట్టినా సరే అదానీని రాష్ట్రంలోకి రానివ్వలేదు. ప్రధాని విద్యుత్ మీటర్లను, అదానీ బొగ్గును తెలంగాణలోకి రానియ్యలేదు. కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాజస్థాన్, తెలంగాణలో అదానీ వ్యాపారాలు చేస్తున్నారు. 12,400 కోట్ల రూపాయల మేరకు అదానీతో పెట్టుబడులకు సంబంధించి రేవంత్ రెడ్డి స్వయంగా ఎంఓయూ కుదుర్చుకున్నాడు. అసలు అదానీ మంచివాడా చెడ్డవాడా అనే విషయాన్ని రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి లు కూర్చొని తేల్చుకొని తమ అభిప్రాయం చెప్పాలి. తెలంగాణ తల్లి అంటే తెలంగాణ జాతికి సంబంధించిన అస్తిత్వానికి ప్రతీక. అద్భుతంగా కట్టుకున్న సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహం ఉండాలన్నది తెలంగాణ ప్రజల ఆకాంక్ష. రాహుల్ గాంధీ అయ్య విగ్రహం పెట్టి రాహుల్ గాంధీ దగ్గర మార్కులు కొట్టేయాలని రేవంత్ రెడ్డి ప్రయత్నం చేస్తున్నాడని నేను కూడా అనవచ్చు. రేవంత్ రెడ్డి తన పార్టీ నాయకుల దగ్గర మార్కులు వేయించుకోవ డానికి తెలంగాణ జాతి మొత్తాన్ని అవమానిస్తున్నారు.

తెలంగాణ తల్లి విగ్రహం పెట్టడానికి రేవంత్ రెడ్డికి ఉన్న సమస్య ఏమిటి? అంజయ్యను అవమానించిన రాజీవ్ గాంధీ విగ్రహం అంజయ్య పార్క్ ముందు పెట్టడంలో అంతర్యం ఏమిటి? గాంధీ విగ్రహాన్ని గాడ్సే పెడితే ఎంత దరిద్రంగా ఉంటదో.. తెలంగాణ తల్లి విగ్రహాన్ని రేవంత్ రెడ్డి లాంటి తెలంగాణ ద్రోహి పెడితే అంతే దారుణంగా ఉంటుంది. కాంగ్రెస్ నాయకులు ఇదే అహంకారంతో మాట్లాడితే.... మేము అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ నాయకుల పేర్లతో ఉన్న ప్రతి పథకం పేరును కచ్చితంగా మారుస్తాం. 9 నెలలలో రేవంత్ రెడ్డి సాధించిన గొప్ప విజయం ఢిల్లీకి 20 సార్లు పోయిరావడం. తెలంగాణ నుంచి రాజ్యసభకు ఇతర ప్రాంత వ్యక్తి అభిషేక్ మను సింఘ్వీని పంపారు. ఈ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఒక్కొక్కటిగా అన్ని పదవులను తెలంగాణేతరులకు అప్పజెప్పుతుంది. అభిషేక్ మను సింఘ్వీ తెలంగాణ కోసం కొట్లాడుతాడు అని ముఖ్యమంత్రి అంటే మరి తెలంగాణ నుంచి ఎంపికైనా ఎనిమిది మంది ఎంపీలు గాడిదలు కాస్తారా? మాదిగ సామాజిక వర్గానికి రాజ్యసభ స్థానం ఇస్తామని చెప్పి మోసం చేసి అభిషేక్ మను సింఘ్వీ కి ఇచ్చారు" అని కేటీఆర్ అన్నారు

# తాత్కాలిక ఉపశమనం... భవిష్యత్తు అంధకారం చేసుకోవద్దు

**హైదరాబాద్ :** డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, సమాజానికి హానికరమైన మాదక ద్రవ్యాల చలామణిని అడ్డుకుందామని ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గురువారం రవీంద్రభారతి ప్రాంగణంలో ప్రజానాట్య మండలి ఆద్వర్యంలో డ్రగ్స్ ని నిర్మూలిద్దాం - సమాజాన్ని మేలుకొలుపుదాం అనే పేరుతో చేపట్టిన కళాయాత్రను మంత్రి జూపల్లి.. జెండా ఊపి ప్రారంభించారు. ఆగస్టు 21 నుంచి సెప్టెంబర్ 21 వరకు హైదరాబాద్ తో పాటు నగర శివారులోని హై స్కూల్స్, జూనియర్, డిగ్రీ, ఇంజనీరింగ్ పీజీ కాలేజీల్లోకళా ప్రదర్శన ద్వారా డ్రగ్స్ గురించి, దాని వల్ల కలిగే దుష్ప్రభావాల పట్ల అవగాహన కల్పించనున్నట్లు నిర్వహకులు మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడు తూ.. సమాజ మార్పులోనూ, నవ సమాజ నిర్మాణంలోనూ



యువత భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. మత్తు అనే మహమ్మారికి యువత బానిసలుగా మారవద్దని, తాత్కాలిక ఉపశమనం కోసం భవిష్యత్తు అంధకారం చేసుకోకూడదని సూచించారు. మాదక ద్రవ్యాలు మనుషుల జీవితాలను నాశనం చేస్తాయని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ చెడు అలవాట్లకు ఆకర్షితులు కావొద్దని కోరారు. మాదక ద్రవ్యాల వినియోగమే సమాజంలో అన్నిటికంటే భయంకరమైన వ్యాధి అని అభివర్ణించారు. చాపకింద నీరులా అది వ్యాప్తి చెందకుండా ముందస్తుగా అప్రమత్తం కావాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపైనా ఉందని పేర్కొన్నారు. మత్తు పదార్థాలను అరికట్టేందుకు యువత, విద్యార్థులు యాంటీ డ్రగ్స్ కమిటీల్లో చేరి సైనికులుగా పనిచేస్తూ ప్రభుత్వ యంత్రాంగానికి సహకరించాలని కోరారు. డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ప్రజానాట్య మండలి నిర్వహకులను, కళాకారులను మంత్రి ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్య మండలి ఆహ్వాన సంఘం సలహాదారు డిజీ నర్సింహారావు, కార్యదర్శి నాగటి మారన్న, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నాయకుల ధర్నా

సొంత పార్టీ ఎమ్మెల్యే కు ఋణ మాఫీ ...

అసలైన రైతులకు షరత్తుల టోపీ..

ఋణ మాఫీ చేస్తామని నమ్మబలికి... రైతుల జీవితాలను బలిచేస్తున్నారు....

**జయశంకర్ భూపాలపల్లి :** బిఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు భూపాలపల్లి జిల్లా కేంద్రంలో వరంగల్ జిల్లా జడ్పీ మాజీ ఛైర్పర్సన్,భూపాలపల్లి జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి కాంగ్రెస్ రైతు ఋణ మాఫీపై రైతుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, ప్రజాప్రతినిధులతో కలిసి గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గండ్ర జ్యోతి మాట్లాడుతూ.... ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా రైతులందరికీ తక్షణమే రూ. 2,00,000/- ఋణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఋణ మాఫీ చేయమంటే బ్యాంక్ ఆధార్ లింక్ కాలేదని,ఆధార్,ఫోన్ లింక్ కాలేదని కల్లబొల్లి కబుర్లు చెప్పుకుంటూ దాటేస్తున్నారు... ఉద్యోగస్తులకు,రేషన్ కార్డు లేనివారికి, ఐటీ కట్టే వారికి రైతు ఋణ మాఫీ లేదని షరతులు వర్తిస్తాయి అంటున్న కాంగ్రెస్ నాయకులు, కానీ వారి ఎంఎల్ఏ, ఎంపీ లకు మాత్రం చాలా పేదవారు అని వాళ్ళకి రూ. 2,00,000/- ఋణ మాఫీ చేస్తారు అంట అని పేర్కొంటూ.ల సొంత పార్టీ ఎంఎల్ఏ లకు ఋణ మాఫీ అసలైన రైతులకు షరత్తుల టోపీ అంటూ ఎద్దేవా చేశారు.. ఇప్పటి వరకు ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చిన హామీలను




అరకొర చేస్తూ మేము ఇచ్చిన మాట అమలు చేశామని బీరాలు పలుకుతున్నారు... ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలు అమలు చేయాలని లేదంటే ప్రజల పక్షాన నిలబడి హామీలు అమలయ్యే వరకు పోరాటం చేస్తామని చెప్పారు. రైతు ఏడ్చిన రాజ్యం... ఎద్దు ఏడ్చిన సేద్యం ... బాగు పడదని హెచ్చరించారు. ఋణ మాఫీ చేస్తామని నమ్మ బలికి రైతుల జీవితాలను బాలిచేస్తున్నారు అని వాపోయారు.. ఇకనైనా రైతులందరికీ న్యాయం చేస్తూ రూ. 2,00,000/- ఋణ మాఫీ చేయాలని డిమాండ్ చేశారు...

# మూగజీవాల ప్రాణాలు కాపాడిన డా. పెంటయ్య

**సూర్యాపేట:** సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలో ఈరోజు సాలార్జంగ్ పేట కి చెందిన జలీల్ తన గొర్రెలు, మేకల మందను బైపాస్ దగ్గరలోని నివాసాల మధ్య ఉన్న ఖాళీ స్థలంలోకి మేతకు తీసుకొని వెళ్లారు. జీవాలు మేపుతుండగా ఇంటి యజమానులు తమ ఇళ్లమధ్య తవ్వుతూ ఇబ్బందులకు గురిచేస్తున్న పందుల నివారణకు గుళికలు కలిపిన అన్నం బయట పడేయడం జరిగింది. అది తెలియని జీవాలు గుళికలు కలిపిన ఆహారం తిన్న ఒక గొర్రెపోతు ,రెండు మేకలు కొద్దిసేపటికి పడిపోవడం జరిగింది. తొలుత పాము కరిచిందని భావించిన కాపరులు హుటాహుటిన స్థానిక ప్రాంతీయ పశువైద్యశాలకు తరలించగా లక్షణాలను బట్టి అది పాము కాటు కాదని, ఫుడ్ పాయిజనింగ్ అని వెంటనే చికిత్స నిర్వహించిన అసిస్టెంట్ డైరెక్టర్ డా పి పెంటయ్య.

ప్రాణాలతో పోరాడుతున్న జీవాలను విషం విరుగుడు ఇస్తూ మధ్యాహ్నం వరకు వైద్యశాలలోనే ఉంచి చికిత్స నిర్వహించి జీవాలకు ప్రాణదానం చేశారు. పట్టణ పరిసర ప్రాంతాల జీవాల పోషకులు పట్టణంలోకి మేతకి వచ్చినప్పుడు ఇండ్ల



పరిసరాల్లో జీవాలు మేతకు వెళ్లకుండా చూసుకోవాలని ,ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్న ఫుడ్ పాయిజనింగ్ నకు గురయ్యే ప్రమాదం ఉందని , లక్షల విలువ చేసే మూగజీవాల ప్రాణాలు పోతాయని సూచించారు. అలాగే పందులు , ఎలుకలు పందికొక్కుల నివారణకు గృహయజమానులు ఏమైనా మందులు పెట్టినట్లైతే అవి రాత్రిపూట పడుకునే ముందు పెట్టుకుని, ఉదయం లేవగానే వాటి అవశేషాలు లేకుండా తొలగించి సురక్షితంగా భూమిలోనికి పాతిపెట్టి నోరులేని జీవాల ప్రాణాలను రక్షించాలని అసిస్టెంట్ డైరెక్టర్, డాక్టర్ పెంటయ్య అన్నారు. మూగజీవాల సంరక్షించడంలో, జీవాల చికిత్స లో పాల్గొన్న సిబ్బంది డా వినయ్ , రాజు, ప్రశాంత్ చంద్రకళ , సాగర్ లను అభినందించారు.

## తాళ్ళ సాయి కుమార్ గౌడ్ వివాహవేడుకల్లో యండి.రహీం షరీఫ్,మాధగోని జంగయ్యగౌడ్



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 22 శాసనసభ న్యూస్ ప్రతినిధి:** ఇబ్రహీంపట్నం శాస్త్ర గార్డెన్ లో జరిగిన ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీకి చెందిన గౌడ సంఘం యువజన నాయకుడు తాళ్ల సాయికుమార్ గౌడ్ వివాహవేడుకలకు ఎండి. షరీఫ్,మాధగొని జంగయ్య గౌడ్ పాల్గొని నూతన వధూవరులు సాయికుమార్ గౌడ్- సుస్మిత లను ఆశీర్వదించారు. వివాహ వేడుకల్లో పాల్గొన్న మంచాల మండలం ఎస్టీ సెల్ నాయకుడు నేనావత్ శ్రీనివాస్ నాయక్. కాంగ్రెస్ పార్టీ నాయకుడు బూర జంగయ్య గౌడ్, వైయస్సార్ యువసేన నాయకులు బోడ. శ్రావణ్, లొంగరి యాదగిరి,దుసరి వేణు ప్రసాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## షార్ట్ ఫిల్మ్ పేరుతో వ్యభిచార రాకెట్

**అదిలాబాద్ :** మంచిర్యాల నగరం నడి బొడ్డున గత కొన్నేళ్లుగా గుట్టుచప్పుడు కాకుండా హైటెక్ రీతిలో నడుస్తున్న వ్యభిచార రాకెట్ ను మంచిర్యాల పోలీసులు గుట్టురట్టు చేసారు. మంచిర్యాల కేంద్రంలోని ఏసీపీ ఆఫీసులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసీపీ ప్రకాష్ వివరాలను వెల్లడించారు. ఎల్ఐసీ ఆఫీసు సమీపంలో ఇంట్లో గత కొంత కాలంగా అత్యంత గోప్యంగా నడుస్తున్న ఈ వ్యభిచారం గృహంపై మంచిర్యాల సీఐ బన్సీలాల్ తన సిబ్బందితో చాకచక్యంగా దాడి చేసి కొంత మంది విటులను అదుపులో తీసుకున్నారని తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మంచిర్యాల పట్టణం చున్నం భట్టి వాడకు చెందిన కరుణాకర్ అనే వ్యక్తి షార్ట్ ఫిల్మ్ పేరుతో ఆర్థికంగా ఈబ్బందులు ఎదుర్కొంటున్న అందమైన యువతులను మాయమాటలతో మోసం చేసి వారిని వ్యభిచారంలోకి దింపి వారి జీవితాలను రోడ్డు పాలు చేస్తున్నాడని తెలిపారు. కరుణాకర్ బెల్లంపల్లి కి చెందిన మరో వ్యక్తిని మేనేజర్ గా పెట్టుకొని అతని ద్వారా జిల్లాలోని పలు ప్రాంతాల వారికి వాట్సప్ ద్వారా ఈ అమ్మాయిల ఫోటోలు షేర్ చేస్తూ వ్యభిచార గృహం నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలో మంచిర్యాల సీఐ బన్సిలాల్ చాకచక్యంగా దాడి చేసి ఏడుగురు విటులను అరెస్టు చేశారు. వారు నవీన్ బెల్లంపల్లి, దేవ పోషమల్లు, గండి రమేష్ రామకృష్ణ పూర్, కొలిపాక రాజశేఖర్ హామలివాడ, గొల్లపల్లి శేఖర్, నస్పూర్ తో పాటు రూ. 12 వేల రూపాయలను, ఏడు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకొని కోర్టుకు హాజరు పరచడం జరుగుతుందని తెలిపారు.

## బాలికల ఆశ్రమ పాఠశాలను తనఖీ చేసిన కలెక్టర్


**జయశంకర్ భూపాలపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని గణపురంలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలికల రెసిడెన్షియల్ విద్యాలయాన్ని గురువారం జిల్లా కలెక్టర్ కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కిచెన్, వంట సామాన్లు భద్రపరిచే గది, విద్యార్థుల డార్మెటరీ, విద్యార్థులకు భోజన సౌకర్యం, క్లాస్ రూమ్స్ పరిశీలించారు. 6వ తరగతి విద్యార్థి మహంతి స్వస్థ తో లెక్కలు చేపించి గుడ్ బాగా చేశావని అభినందించి భవిష్యత్తు లో ఏం అవుతావని అడుగగా తాను డాక్టర్ కావాలని అనుకుంటున్నానని చెప్పగా కలెక్టర్ అభినందించారు. విద్యార్థులు చినంతనం నుండే లక్ష్యాన్ని నిర్దేశించుకుని బాగా చదువుకోవాలని సూచించారు. వసతి గృహం నిర్వహణ బాగుందని ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని సూచించారు. 5 నుండి 9వ తరగతి వరకు ఇక్కడ బాలికలకు విద్యాబోధన జరుగుతున్నదని తెలిపారు. మొత్తం 381 మంది బాలికలు విద్యనభ్యసిస్తున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారం అందించాలని ప్రిన్సిపాల్ కు సూచించారు. సౌకర్యాలు గురించి అడిగి తెలుసుకుని మరమ్మత్తులు నిర్వహణకు ఇంజనీరింగ్ అధికారుల ద్వారా పర్యవేక్షణ చేయించి అంచనా ప్రతిపాదనలు సిద్ధం చేసి నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. కిచెన్ ఫ్లోరింగ్, మంచినీటి ట్యాంక్, ఆర్వో ప్లాంట్, ప్రహరీ, కంప్యూటర్ లాబ్, అదనపు తరగతి గదులు తదితర. సౌకర్యాలు కల్పించాలని ప్రిన్సిపల్ చేసిన విజ్ఞప్తిని పరిశీలిస్తామని కలెక్టర్ తెలిపారు. క్రమం తప్పక విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధులు ప్రబల కుండా విద్యార్థులు వ్యక్తి గత పరిశుభ్రత పాటించే విధానంగా అవగాహన కల్పించాలని ఆయన స్పష్టం చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ వంటలు ఎలా ఉన్నాయంటూ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. తదుపరి వసతిగృహ సందర్శన రిజిస్టర్ లో సంతకం చేశారు. అంతకు ముందు విద్యార్థులతో కలిసి విద్యాలయం ఆవరణలో మొక్కలు నాటి, విద్యార్థులు, సిబ్బంది ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి నరేష్ తహసిల్దార్ మురళీధర్ రావు, ఎంపీడీవో భాస్కర్, ప్రిన్సిపల్ స్వప్న తదితరులు పాల్గొన్నారు

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో మౌళిక వసతుల పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

**జగిత్యాల :** జగిత్యాల నూకపల్లి గ్రామం మంజూరైన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో మౌళిక వసతుల పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అన్నారు.. గురువారం జగిత్యాల మున్సిపాలిటి పరిధిలో, నూకపల్లిలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ 4,520 గృహములలో మిగిలిపోయిన మౌళిక వసతులైన మురికి కాలువలు, సెప్టిక్ ట్యాంక్ లు, నీటి వసతి, విద్యుత్ లైన్ల పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. 4,520 డబుల్ బెడ్ రూమ్ గృహములలో అలాట్ మరియు మిగిలిపోయిన ఇండ్లను అలాట్ చేయుటకు లబ్దిదారులను ఎంపిక చేయుటకు జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్,స్థానిక శాసన సభ్యులు డా. సంజయ్ కుమార్, హౌసింగ్,రెవెన్యూ పంచాయతీ రాజ్, మిషన్ భగీరథ, విద్యుత్ శక్తి, మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జగిత్యాల పట్టముకు మంజూరు కాబడిన (4520) డబుల్ బెడు రూమ్ ఇండ్లను ఎంపిక చేసి అలాట్ చేసారని,మిగతా బ్యాలెన్స్ గృహాలము ఎంపిక చేయుటకు మీ సేవ ద్వారా అప్లికేషన్లు స్వీకరించుటకు కమిషనర్ మీ సేవ ద్వారా అనుమతి తీసుకోని అప్లికేషన్లు స్వీకరించి, వచ్చిన దరఖాస్తులను టిఎస్ వెబ్సైట్ ద్వారా మరియు జిల్లా అధికారులచే టీమ్ లు చేసి నిస్పక్షపాతికముగా అర్హులైన లబ్దిదారులను రెండు మాసములలో ఎంపిక చేయవలేనని రెవెన్యూ,హౌసింగ్ అధికారులను ఆదేశించారు. 17 కోట్లతో మంజూరి కాబడిన మురికి కాలువల నిర్మాణము సెప్టిక్ ట్యాంక్ల నిర్మాణము మరియు గృహములకు కరెంట్ పానెల్ బోర్డ్స్ రెండు మాసములలో పూర్తి చేయవలేనని పంచాయత్ రాజ్ అదికారులను ఆదేశించారు. 14 కోట్లతో మంజురి కాబడిన వాటర్ ట్యాంక్ మరియు నీటి పైప్ లైన్లు డబుల్ బెడ్రూము గృహములతో పాటు ఇందిరమ్మ కాలనీ లో పైప్ లైన్లు నెల రోజులలో పూర్తి చేయవలేనని మిషన్ భగీరత అదికారులను ఆదేశించారు.. నూకపల్లి కాలనీ కి వెళ్ళే రహదారి ఆక్రమించుకున్న దానిని క్లియర్ చేయించాలని రెవెన్యూ అదికారులను ఆదేశించారు. కాలనీలలో పేరుకపోయిన ముళ్ళపొదలు, పిచ్చిమొక్కలు తొలగించాలని మున్సిపల్ కమిషనర్ ని ఆదేశించారు. జగిత్యాల పట్టణములో నిర్మించిన సమీకృత మార్కెట్ ను ప్రజలకు ఉపయోగములోకి తీసుకరావాలని శాసన సభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. నూకపల్లీ అర్బన్ కాలనిని అమృత్ స్కీమ్ కు టై అప్ చేయగలరని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి రెండు నెలలలో లబ్దిదారులకు అందచేయుటకు ప్రయత్నం చేయగలరని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, స్థానిక శాసన సభ్యులు డా. సంజయ్ కుమార్ అధికారులకు నిర్దేశించారు..ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పి. రాంబాబు,ఆర్డీవో మధుసూదన్, రహమాన్, శేఖర్ రెడ్డి, సంపత్ రావు,ఈఈ లు జే.రాజేశ్వర్, మిళింద్, జలెందర్, డిప్యూటీ ఈఈలు, కమిషనర్ సమ్మయ్య, తహసీల్దార్ వరందన్, ఇతర అధికారులు పాల్గొన్నారు..

# దేవరతో పోటీకి సై అంటోన్న ఈగ విలన్

ఈగ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యాడు కన్నడ స్టార్ యాక్టర్ కిచ్చా సుదీప్. ఆ తర్వాత విక్రాంత్ రోన సినిమాతో తెలుగులో సూపర్ వసూళ్లు రాబట్టి.. నిర్మాతలకు కాసుల వర్షం కురిపించాడు. ఇప్పుడు మాక్స్ సినిమాతో మరోసారి వినోదాన్ని అందించేందుకు రెడీ అంటున్నాడు. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికర వార్త మూవీ లవర్స్‌ను ఖుషీ చేస్తోంది. సుదీప్ జూనియర్ ఎన్టీఆర్‌తో పోటీ పడబోతున్నాడన్న క్రేజీ అప్‌డేట్ మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెంచేస్తుంది. తారక్ నటిస్తోన్న దేవర పార్టు 1 సెప్టెంబర్ 27న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుందని తెలిసిందే. తాజా సమాచారం ప్రకారం మాక్స్ చిత్రాన్ని కూడా ఇదే రోజున విడుదల చేసేందుకు రెడీ అవుతున్నారని ఇండస్ట్రీ సర్కిల్‌లో న్యూస్ ఒకటి తెరపైకి వచ్చింది. కొరటాల శివ దర్శకత్వంలో తారక్ నటిస్తోన్న దేవర గ్లింప్స్ నెట్టింటిని షేక్ చేస్తూ మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతోంది. మాస్ మూవీ లవర్స్‌కు కావాల్సిన వినోదాన్ని అందించడం ఖాయమని గ్లింప్స్ చెప్పకనే చెబుతోంది. ఇక విజయ్ కార్తికేయన్ డైరెక్ట్ (డెబ్యూ) చేస్తున్న మాక్స్ మూవీ టైటిల్ టీజర్ ఇప్పటికే నెట్టింటిని షేక్ చేస్తోంది. రాబోయే వాళ్ళు అగ్ని పర్వతం నుంచి తప్పించుకోవచ్చు. భూకంపం నుంచి తప్పించుకోవచ్చు.. తుఫాన్ నుంచి తప్పించుకోవచ్చు. సునామీ నుంచి కూడా తప్పించుకోవచ్చు కానీ వీడితో పెట్టుకుంటే సావు లేని వరంతో పుట్టినోడు కూడా చచ్చిపోతాడు.. అంటూ కిచ్చాసుదీప్ క్యారెక్టర్‌ను ఎలివేట్ చేసే సన్నివేశాలు సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తున్నాయి. ఫ్యామిలీ ఆడియెన్స్‌తోపాటు మాస్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న తారక్, సుదీప్ మధ్య పోటీ ఎలా ఉంటుందనేది సర్వత్రా ఆసక్తి నెలకొంది.




# హడావిడి అస్సలు వద్దు..

నిదానమే ప్రధానం.. దేనికైనా ఓపిక ఉండాలంటారు పెద్దోళ్లు. నానిని చూస్తుంటే ఇదే అనిపిస్తుందిప్పుడు. పాన్ ఇండియా అంటూ హడావిడి అస్సలు పడట్లేదు.. అలాగని ప్రపంచం ఫాలో అవుతున్న పాన్ ఇండియన్ మార్కెట్ వద్దనడం లేదు. దానికోసం సపరేట్‌గా ఓ ప్లాన్ ఫాలో అవుతున్నారు. మరి అదేంటి..? ఆయనేం చేస్తున్నారు..? నిదానమే ప్రధానం.. దేనికైనా ఓపిక ఉండాలంటారు పెద్దోళ్లు. నానిని చూస్తుంటే ఇదే అనిపిస్తుందిప్పుడు. పాన్ ఇండియా అంటూ హడావిడి అస్సలు పడట్లేదు.. అలాగని ప్రపంచం ఫాలో అవుతున్న పాన్ ఇండియన్ మార్కెట్ వద్దనడం లేదు. దానికోసం సపరేట్‌గా ఓ ప్లాన్ ఫాలో అవుతున్నారు. మరి అదేంటి..? ఆయనేం చేస్తున్నారు..? కరోనాకు ముందే పాన్ ఇండియన్ మార్కెట్ ఆప్షన్ మాత్రమే.. కానీ ఇప్పుడది అవసరం.. రేపటికి అత్యవసరంగా మారిపోతుందేమో..? అందుకే హీరోలంతా అటు వైపు పరుగులు తీస్తున్నారు. నాని కూడా దీనికి మినహాయింపేమీ కాదు. ఈయన కూడా పాన్ ఇండియన్ మార్కెట్ దృష్టిలో పెట్టుకునే లు చేస్తున్నారు కాకపోతే దానికోసం ప్రత్యేకంగా ఆ రూట్ ఫాలో అవుతున్నారు. ప్రభాస్, యశ్ మాదిరి అందరూ రాత్రికి రాత్రే పాన్ ఇండియన్ హీరోలైపోరు. దానికి చాలా ఓపిక కావాలి.. నాని అదే చేస్తున్నారిప్పుడు.. నెమ్మదిగా ఒక్కో పావు కదుపుతున్నారు. శ్యామ్ సింగరాయ్‌తో తొలిసారి పాన్ ఇండియ కోసం ట్రై చేసారు.. ఆ తర్వాత దసరా, హాయ్ నాన్నకు ఇదే ఫార్ములా అప్లై చేసారు. మధ్యలో అంటే సుందరానికి ను కేవలం సౌత్‌లోనే విడుదల చేసారు.





# నాకు నేనే పోటీ..

ఇండిపెండెన్స్ డే వీక్‌లో తమన్నా భాటియా చేసిన ఓ విషయాన్ని డిసెంబర్ 6న రష్మిక మందన్న రిపీట్ చేయబోతున్నారా? తమన్నా ఒక్క విషయంలో సక్సెస్ అయితే, తాను రెండు లతోనూ విజయాన్ని మూటగట్టుకోవాలనుకుంటున్నారా?తనకు తానే పోటీ అని మాటల్లో చెప్పుకోవడం వేరు... నిజ జీవితంలో అలాంటి పరిస్థితి వచ్చినప్పుడు ఎమోషనల్‌గా బ్యాలన్స్ చేసుకోవడం వేరు... ఎలా బ్యాలన్స్ చేస్తానా? అనే ఆలోచనల్లోనే ఉన్నారా నేషనల్ క్రష్.. మాట్లాడుకుందాం రండి...ఇండిపెండెన్స్ డే వీక్‌లో తమన్నా భాటియా చేసిన ఓ విషయాన్ని డిసెంబర్ 6న రష్మిక మందన్న రిపీట్ చేయబోతున్నారా? తమన్నా ఒక్క విషయంలో సక్సెస్ అయితే, తాను రెండు లతోనూ విజయాన్ని మూటగట్టుకోవాలనుకుంటున్నారా? తనకు తానే పోటీ అని మాటల్లో చెప్పుకోవడం వేరు... నిజ జీవితంలో అలాంటి పరిస్థితి వచ్చిన ప్పుడు ఎమోషనల్‌గా బ్యాలన్స్ చేసుకోవడం వేరు... ఎలా బ్యాలన్స్ చేస్తానా? అనే ఆలోచన ల్లోనే ఉన్నారా నేషనల్ క్రష్.. మాట్లాడుకుం దాం రండి... లాస్ట్ ఇయర్ యానిమల్‌తో మెప్పించిన రష్మిక మందన్న, ఈ ఏడాది ఇప్పటిదాకా అకౌంట్ ఓపెన్ చేయనేలేదు. ఇయర్ మొత్తం వెయిట్ చేసిన అభిమానులను ఇయర్ ఎండింగ్‌లో పలకరించడానికి రెడీ అయిపోతున్నారు. అందులోనూ నార్త్ అండ్ సౌత్ ఆడియన్స్ కి ఒకేసారి హలో చెప్పడానికి రెడీ అవుతున్నారు. ఛత్రపతి శివాజీ మహరాజ్ కొడుకు శంభాజీ మహరాజ్ జీవితం ఆధారంగా తెరకెక్కిన చావా. ఇందులో శంభాజీ పాత్ర ఏసుబాయి కేరక్టర్‌లో నటిస్తున్నారు రష్మిక మందన్న. డిసెంబర్ 6న విడుదలకు రెడీ అవుతోంది చావా మూవీ. హిస్టారికల్ కావడంతో సౌత్‌లోనూ ఈ పట్ల ఆసక్తి మెండుగా కనిపిస్తోంది.అటు పుష్పరాజ్‌కి నచ్చిన శ్రీవల్లిగానూ సేమ్ డేట్‌లోనే ఆడియన్స్ ని పలకరించడానికి సిద్ధమవుతున్నారు నటి రష్మిక మందన్న. పుష్ప కు సీక్వెల్ పుష్ప2 డిసెంబర్ 6న విడుదల కానుంది. ఆల్రెడీ విడుదలైన సూసేకీ పాటలో అల్లు అర్జున్, రష్మిక కెమిస్ట్రీ ఓహో అనిపిస్తోంది. లిరికల్ వీడియోలో మీరు చూసినదానికి వెయ్యింతలు ఒరిజినల్ సాంగ్‌లో చూడటానికి సిద్ధంగా ఉండమని ఊరిస్తున్నారు మేకర్స్. సో డిసెంబర్ లో పండగ చేసుకోవడానికి మీరందరూ రెడీ అయిపోండని అభిమానులకు గట్టిగానే చెబుతున్నారు రష్మిక మందన్న.



# త్రిశూలంతో విశ్వంభర లుక్ వైరల్

టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలను అభిమానులు ఘనంగా సెలబ్రేట్ చేస్తున్నారు. చిరంజీవి ప్రస్తుతం టైటిల్ రోల్‌లో నటిస్తున్న సోషియో ఫాంటసీ ప్రాజెక్ట్ విశ్వంభర బింబిసార ఫేం వశిష్ఠ మల్లిడి దర్శకత్వం వహిస్తున్నాడు. నేడు చిరుకు బర్త్ డే విషెస్ తెలియజేస్తూ విశ్వంభర నుంచి కొత్త పోస్టర్ షేర్ చేశారు మేకర్స్. అతీత శక్తులతో నిండిపోయిన త్రిశూలాన్ని చేతపట్టుకున్న చిరంజీవి లుక్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. ఈ చిత్రంలో త్రిష ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. అమిగోస్ ఫేం ఆషికా రంగనాథ్, రమ్య పసుపులేటి, సురభి, ఈషా చావ్లా, ఆశ్రిత వేముగంటి నండూరి కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇటీవలే పాపులర్ యాక్షన్ కొరియోగ్రఫర్ %ూఅశ్రీఖతీఖంబ% పర్యవేక్షణలో విశ్వంభరలో వచ్చే హై ఆక్టేన్ క్లైమాక్స్ యాక్షన్ సీక్వెన్స్ చిత్రీకరణ కొనసాగుతున్నట్టు మేకర్స్ తెలియజేశారని తెలిసిందే. యాక్షన్ సీక్వెన్స్ కోసం సెట్స్‌లోకి ఎంటరైన విజువల్స్ వీడియోను మేకర్స్ షేర్ చేయగా.. నెట్టింట చక్కర్లు కొడుతోంది. ఈ చిత్రాన్ని 2025 జనవరి 10న గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. ఈ మూవీని యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై వంశీ, ప్రమోద్ విక్రమ్ తెరకెక్కిస్తుండగా.. ఆర్ఆర్ఆర్ ఫేం లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే విడుదల చేసిన విశ్వంభర టైటిల్ లుక్, కాన్సెప్ట్ వీడియో మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతూ.. సినిమాపై సూపర్ బజ్ క్రియేట్ చేస్తోంది.

# పూరీ సంచలన నిర్ణయం?



డైరెక్టర్ పూరీ జగన్నాథ్ లైగర్ లాంటి డిజాస్టర్ తర్వాత డబుల్ ఇస్మార్ట్ అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. రామ్ హీరోగా తెరకెక్కిన ఇస్మార్ట్ శంకర్ సినిమా సూపర్ హిట్ కావడంతో దానికి సీక్వెల్ గా తెరకెక్కిన డబుల్ ఇస్మార్ట్ సినిమా మీద కూడా అంచనాలు ఉన్నాయి. అయితే ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది కానీ ఏమాత్రం అంచనాలను అందుకోలేకపోయింది. ఒక రకంగా పూరి జగన్నాథ్ కి ఇది మరొక సెట్ బ్యాక్ అని చెప్పాలి. అయితే ఇక్కడ అదృష్టం ఏమిటి అంటే సినిమా రిలీజ్ కి ముందే ఈ సినిమాకి సంబంధించిన బిజినెస్ క్లోజ్ చేశారు. ఓటీటీలో మంచి డీల్ వచ్చింది. అలాగే ప్రొడ్యూసర్ నిరంజన్ రెడ్డి ఈ సినిమా మొత్తం థియేటర్ హక్కులను 60 కోట్ల రూపాయలు వెచ్చించి కొనుగోలు చేశాడు. అయితే ఆయన ఇప్పుడు భారీగా నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. నిజానికి నిరంజన్ రెడ్డి హనుమాన్ సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుని భారీగానే డబ్బులు సంపాదించారు. ఆ నమ్మకంతోనే ఆయన మరిన్ని సినిమాలు చేసేందుకు సిద్ధమవుతున్నాడు. పూరీ జగన్నాథ్ మీద నమ్మకంతో ఆయన తనతో సినిమా చేస్తానని మాటిచ్చిన కారణంగా ఈ సినిమా హక్కులు కొనుగోలు చేశాడు. ట్రేడ్ వర్గాల అంచనాల ప్రకారం ఈ సినిమా కొనుగోలు చేసినందుకు నిరంజన్ రెడ్డి దాదాపు 40 కోట్ల రూపాయల వరకు నష్టపోవలసిన పరిస్థితులు ఏర్పడుతున్నట్లుగా తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే అంతకుముందు భవిష్యత్తులో చూద్దాం అని పూరి జగన్నాథ్ మాట ఇచ్చినట్టుగా ఇప్పుడు నిరంజన్ రెడ్డి బ్యానర్ లో ఒక సినిమా చేయడానికి సిద్ధమైనట్లుగా తెలుస్తోంది. తేజ సజ్జ హీరోగా పూరి జగన్నాథ్ ఒక సినిమా చేయబోతున్నాడని అంటున్నారు.

PMR Publication,Thurkayamjal 4-136/12, 9100900918